www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
16 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:344

విశాలభారతి
తెలుగు దినపత్రిక

# మళ్లీ మోడీనే టాప్



- ఆదరణ తగ్గలేదని తేల్చిన తాజా సర్వే

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** జి20 సదస్సుకు ఆతిథ్యమిస్తూ విజయవంతంగా నిర్వహించడంలో సత్తా చాటుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాజాగా ప్రపంచ వ్యాప్తంగా తనకున్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకున్నారు. మోదీ 76 శాతం ఆమోదం రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా మరోసారి గుర్తింపు తెచ్చుకున్నారు. అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ విడుదల చేసిన సర్వేలో మోదీ తిరిగి నెంబర్ వన్ స్థానంలో

..మిగతా |2| లో



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ వేదికగా ఈ నెల 17న విజయభేరి సభతో అసెంబ్లీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది హస్తం పార్టీ. సోనియా గాంధీ హాజరుకానున్న ఈ సభ నుంచే కదనరంగంలోకి దూకెందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు. అధికార బీఆర్ఎస్ తుక్కుతుక్కుగా ఓడించేందుకు అస్త్రాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు కాంగ్రెస్ పెద్దలు. ఓవైపు అభ్యర్థుల జాబితాపై కసరత్తు చేస్తూనే... మరోవైపు కీలకమైన సీడబ్ల్యూసీ భేటీని హైదరాబాద్ వేదికగా నిర్వహించబోతుంది. ఇదే సమయంలో విజయభేరి పేరుతో భారీ సభను తలపెట్టింది. ఇదే సభా వేదిక నుంచి కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఎన్నికల శంఖారావాన్ని పూరించోతున్నాయి. సోనియాగాంధీ హాజరవుతున్న ఈ సభ సాక్షిగా ఆరు ప్రధాన ఎన్నికల వాగ్దానాలను ప్రకటించనున్నట్లు రాష్ట్ర నేతలు తెలిపారు.

# విజయభేరి'తో సమర శంఖారావం..!!

## తెలంగాణ తల్లి సోనియమ్మ రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

- సభా వేదిక నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న కాంగ్రెస్
- ఆరు ప్రధాన ఎన్నికల వాగ్దానాలను ప్రకటించనున్న సోనియా
- వ్యూహాత్మకంగానే 'సీడబ్ల్యూసీ' కోసం హైదరాబాద్ ఎంపిక
- సోనియా సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలు
- ఈ సభ సాక్షిగా తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్న హస్తం సైనికులు
- దిల్లీలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలనపై ఇక సమరమే

**హైదరాబాద్,విశాలభారతి:**

**కదలిరానున్న అగ్రనాయకత్వం**

ఇదిలా ఉండగా..శనివారం మధ్యాహ్నం తాజ్‌కృష్ణాలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించనున్నారు. ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కదలిరానుంది. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ కీలకమైన సీడబ్ల్యూసీ మీటింగ్ కు హైదరాబాద్ ను వ్యూహాత్మకంగా ఎంపిక చేసింది కాంగ్రెస్. ఈ సభా వేదిక నుంచి 5 గ్యారెంటీ హామీలను ప్రకటించనున్నారు సోనియా గాంధీ. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీతో కీలకమైన ప్రకటనలు చేయించటం ద్వారా బలమైన సందేశాన్ని ప్రజల్లోకి పంపాలని టీపీసీసీ భావిస్తోంది. ఇప్పటికే పలు డిక్లరేషన్లను ప్రకటించిన కాంగ్రెస్... విజయభేరి సభ వేదిక నుంచి ఎలాంటి ప్రకటనలు చేస్తుందనేది తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యారంటీలలో ప్రధానంగా తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, కర్ణాటకలో మాదిరిగా మహిళలకు ఉచిత ప్రయాణం, గృహలక్ష్మితో పాటు ఉద్యోగాల భర్తీ, ఎస్సీ ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ వంటి అంశాలు ఉంటాయని తెలుస్తోంది.

**కేసీఆర్ పాలనపై విమర్శలు**

దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం భారాస ప్రభుత్వమని ఇప్పటికే కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. సీడబ్ల్యుసీ సమావేశాల తరువాత తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని పేర్కొంటున్నారు. దిల్లీలో మోదీ, తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలన కొనసాగిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు జైరాం రమేష్ ఆరోపించిన విషయం తెలిసిందే. మరోవైపు భారత్ జోడోయాత్ర తరువాత కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఇప్పుడు తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు.

**జన సమీకరణకు ప్రత్యేక ప్రణాళికలు**

'విజయభేరి' బహిరంగ సభకు భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని పార్టీ నేతలకు ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి మండలం నుంచి జనాన్ని తరలించేందుకు పక్కా ప్రణాళికతో పనిచేయాలని... అన్ని నియోజకవర్గాల్లో స్థానిక కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. అందుకు తగ్గట్టే స్థానిక నేతలతో వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉన్న జిల్లాల నుంచి అధిక సంఖ్యలో జనాన్ని తరలించాలని ఇప్పటికే నేతలను పురమాయించారు. ఇక ఇదే సభా వేదిక నుంచి భారీ చేరికలు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పలు పార్టీలకు చెందిన కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్న నేపథ్యంలో ఆయా నేతలు సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. మొత్తంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీడబ్ల్యూసీ భేటీతో పాటు విజయభేరి సభతో తెలంగాణ ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక బీజేపీ, బీఆర్ఎస్ విధానాలపై అగ్రనాయకురాలు సోనియాగాంధీ సభలో ఎలా ఎండగడతారని సర్వత్రా ఆసక్తికరంగా మారింది



# బీసీ, మహిళా రిజర్వేషన్లపై తేల్చండి

- పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టాలని డిమాండ్
- ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ
- మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ కట్టుబడి ఉందని వెల్లడి
- బిఆర్ఎస్ ఎంపీలు చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపీలకు దిశానిర్దేశం
- బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

**హైదరాబాద్,విశాలభారతి:**

చట్ట సభల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుతో సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును.. రెండింటినీ ఈనెల 18 నుంచి నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. శుక్రవారం ప్రగతి భవన్ లో సమావేశమైన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. బీసీ (ఓబీసీ) బిల్లు., మహిళా బిల్లు., ఈ రెండు బిల్లులను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టే దిశగా బిఆర్ఎస్ ఎంపీలు చేపట్టాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాల పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సుధీర్ఘంగా చర్చించింది. మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి వున్నదని, దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు కేంద్రాన్ని ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ తన గళాన్ని వినపిస్తునే వుంటుందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఈ దిశగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో పార్టీ డిమాండ్లను రాజ్యసభ లోక్ సభల్లో ఎంపీలు లేవనెత్తాలని అధినేత సిఎం కేసీఆర్ సూచించారు. తమ గళాన్ని వినిపించాలని దిశానిర్దేశం చేశారు.

**బిసీ బిల్లుపై చర్చ పెట్టండి**


తమ తమ వృత్తులను తర తరాలుగా నిర్వరిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భాగస్వాములైన సబ్బండ వృత్తి కులాలైన బీ.సీ ల కు చట్ట సభల్లో సముచిత ప్రాధాన్యత దిశగా అడుగులు వేయాలని సీఎం కేంద్రానికి సూచించారు. ఉత్పత్తిలో భాగస్వాములౌతూ, సభ్య సమాజానికి సేవలందిస్తూ, దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంటున్న బీసీ (ఓబీసీ) కులాలను సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో మరింత దేశవ్యాప్తంగా ముందుకు నడిపించాల్సిన బాధ్యత కేంద్రం

..మిగతా |2| లో

## పేదలకు చేరువలోకి వైద్యం

- 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి తెలంగాణ
- దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణం

2



## నవదీప్ కు ఊరట

- ఈ నెల 19 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

2



## పరీక్ష హాల్లోనే కుప్పకూలిన టెట్ అభ్యర్థిని

- పరీక్షకు వెళ్లే తొందరలో మెట్లెక్కిన 8 నెలల నిండు గర్భిణి

2



# నిఫా డేంజర్ బెల్స్

## కేరళలో విజృంభిస్తున్న వైరస్

- నిఫా సోకితే మరణమే... ఐసీఎంఆర్ హెచ్చరిక
- వ్యాప్తిని అడ్డుకోవాలని వైద్య నిపుణుల సూచన

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కేరళ రాష్ట్రంలో నిఫా వైరస్ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇక ఐసీఎంఆర్ సైతం నిఫా సోకితే మరణమే అని హెచ్చరిస్తోంది. ఈ వైరస్ బారిన పడి ఇద్దరు మృతి చెందారు. నిఫా బాధితుల మరణాల రేటు 40 70 శాతం మధ్య ఉంటుందని వెల్లడించింది. ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ విషయంలో ఇది కేవలం 2 3 శాతం మాత్రమేనని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ భల్ చెప్పారు. కేరళలో ప్రస్తుతం ఒకే రోగి నుంచి ఈ వైరస్ వ్యాప్తి మొదలైందన్నారు. స్థానికంగా నిఫా వ్యాప్తి కట్టడికి ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. అయితే, కేరళలోనే ఈ వైరస్ తరచూ ఎందుకు వెలుగుచూస్తోందనేది తెలియదన్నారు. 'నిఫా విషయంలో ఐసీఎంఆర్ వద్ద

..మిగతా |2| లో

# సీడబ్ల్యూసీ మీటింగ్స్ హిస్టారికల్

- ఐదు రాష్ట్రాల్లో గెలిచేది మేమే
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే
- ముస్లిం ఓట్ల కోసం కేసీఆర్ నాటకాలు
- కాంగ్రెస్ పెద్దలతో షర్మిల టచ్ లో ఉన్నారు
- కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్



**హైదరాబాద్,విశాలభారతి:**

హైదరాబాద్ లో జరగబోయే సీడబ్ల్యూసీ మీటింగ్స్ చరిత్రలో నిలిచిపోతాయని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల్లో తామే అధికారంలోకి రాబోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్నారు. కేవలం అధికారం కోసమే బీజేపీ డ్రామాలు ఆడుతున్నదని విమర్శించారు. హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ ప్రధానకార్యదర్శి

..మిగతా |2| లో



## కాసాని జ్ఞానేశ్వర్‌కు దత్తాత్రేయ పరామర్శ

- ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న హర్యాన గవర్నర్

..మిగతా |2| లో

# మళ్లీ మోడీని టాప్

**మొదటిపేజీ తరువాయి**

నిలిచారు. మోదీ నాయకత్వానానికి అప్రూవల్ రేటింగ్ 76 శాతంగా ఉండగా, డిసప్రూవల్ రేటింగ్ 18 శాతంగా, తటస్థంగా ఉండిన వారి రేటింగ్ 6 శాతంగా ఉంది. కాగా, మోదీ తర్వాత స్విట్జర్లాండ్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 64 శాతం ఆమోదం రేటింగ్‌తో రెండో స్థానంలో నిలిచారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయేల్ లొపెజ్ అబ్రాడార్ 61 శాతం ఆమోదం రేటింగ్‌తో మూడో స్థానం పొందారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 40 శాతం అప్రూవల్ రేటింగ్‌లోనూ, కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడూ 27 శాతం, ఫ్రాన్స్ అధ్య మెక్రాన్ 24 శాతం అప్రూవల్ రేటింగ్‌లోనూ నిలిచారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీ గత సర్వేలోనూ అగ్రస్థానంలో నిలవగా, జీ20 విజయంతో ఆ అగ్రస్థానం మరోసారి పదిలమైంది. రెండ్రోజుల పాటు న్యూఢిల్లీలో అత్యంత వైభవంగా జరిగిన జీ 20 సదస్సులో 40 మందికి పైగా ప్రపంచ నేతలు పాల్గొన్నారు.

# బీసీ, మహిళా రిజర్వేషన్లపై తేల్చండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం మీద వున్నదని సీఎం అన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బీసీ ల అభివృద్ధి సంక్షేమం దిశగా అమలు చేస్తున్న పథకాలు కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నాయని, అవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రాజకీయ అధికారంలో బీసీల భాగస్వామ్యం మరింత పెంచడం ద్వారానే వారి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా బీసీ (ఓబీసీ)లకు పార్లమెంటు అసెంబ్లీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

**రిజర్వేషన్ల పై తాత్సారంపై అసంతృప్తి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత నిర్వహించిన మొదటి అసెంబ్లీ సెషన్ లోనే ( 14 జూన్ 2014) బీసీ రిజర్వేషన్ బిల్లు పై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి పంపి తొమ్మిదేండ్లు గడుస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మౌనం వహిస్తూ, బీసీ రిజర్వేషన్ల పై తాత్సారం వహించడం పట్ల బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సామవేశం అసంతృప్తిని వ్యక్తం చేసారు. పార్లమెంటు, అసెంబ్లీ చట్ట సభల్లో బీసీలకు సరియైన ప్రాధాన్యత దక్కినప్పుడే వారి సమ్మితాభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని లేఖలో ప్రస్తావించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వహించకుండా బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వారికి చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఆమోదం పొందే దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.

**మహిళా రిజర్వేషన్ కోసం డిమాండ్**

సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా రాణించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అధినేత సిఎం కేసీఆర్ అన్నారు. మహిళల్లో దాగివున్న శక్తిని వెలికితీసి వారికి సహకరిస్తూ వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేసినపుడు మాత్రమే ఏ సమాజమైనా కూడా ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణ దేశానికే ఆధర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. మహిళల భాగస్వామ్యాన్ని రాజకీయ అధికారంలో కూడా మరింతగా పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండు చేసారు. అందులో భాగంగా ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటరీ ప్రత్యేక సమావేశాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా బిల్లును ప్రవేశపెట్టాలని, బిఆర్ఎస్ పార్లమెంటరీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని ప్రధానికి రాసిన లేఖలో సీఎం తెలిపారు. చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్ట మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ( 14 జూన్ 2014) ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన విషయాన్ని కేంద్రం ఇంతవరకు పట్టించుకోకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# పేదలకు చేరువలోకి వైద్యం

- 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి తెలంగాణ
- దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణం

**హైదారబాద్:** ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రతియేటా పదివేల మంది వైద్యులను తయారు చేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్ని సృష్టిస్తున్నదనీ, దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తెలిపారు. శుక్రవారం శుభ ముహూర్తాన సిఎం కేసీఆర్ చేతులమీదుగా 9 మెడికల్ కాలేజీలు ప్రగతి భవన్ నుండి వర్చువల్ పద్ధతిలో ప్రారంభమయ్యాయి. కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం...జిల్లాల్లో నేటి నుండి నూతన మెడికల్ కాలేజీలు నూతనంగా ప్రారంభమయ్యాయి.

# నిఫా డేంజర్ బెల్స్

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతానికి 10 మంది రోగులకు సరిపడా మాత్రమే మోనోక్లోనల్ యాంటీబాడీ డోసులు ఉన్నాయి. 2018లో ఆస్ట్రేలియా నుంచి వాటిని తెప్పించాం. ఇప్పుడు మరో 20 డోసులు సేకరించనున్నాం. ఇన్ఫెక్షన్ ప్రారంభ దశలో ఈ ఔషధం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, దేశంలో ఇప్పటివరకు ఎవరికీ ఈ యాంటీబాడీ డోసు ఇవ్వలేదు. భారత్ వెలుపల మాత్రం 14 మంది నిఫా రోగులకు ఈ యాంటీబాడీలు అందించారు. వారంతా కోలుకున్నారు' అని ఐసీఎంఆర్ డీజీ వెల్లడించారు. అయితే, యాంటీబాడీ డోసు భద్రత విషయంలో కేవలం ఫేజ్ 1 ట్రయల్ మాత్రమే పూర్తయినట్లు రాజీవ్ భల్ తెలిపారు. అదీ విదేశాల్లోనే పూర్తయిందని చెప్పారు. దాని సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పరీక్షించాల్సి ఉందన్నారు. కేరళలో ఈ యాంటీబాడీ డోసును ఉపయోగించే విషయంలో వైద్యులు, రోగుల కుటుంబీకులతో పాటు స్థానిక ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌కు దత్తాత్రేయ పరామర్శ

**విశాల భారతి, హైదరాబాద్:**

బడుగు వర్గాల ఐక్యత, వారి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో ముందుండాలని హర్యాన గవర్నర్‌బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరి డిశ్చార్జి అయిన జ్ఞానేశ్వర్ ను శుక్రవారం అమీర్ పేట్ శ్రీనివాస కాలనీలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ కుమారుడు కాసాని సాయి దత్తాత్రేయకు స్వాగతం పలికి ఇంట్లోకి తీసుకెళ్లారు. జ్ఞానేశ్వర్ దగ్గరకు వెళ్లిన దత్తాత్రేయ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కు జ్ఞానేశ్వర్, ఆయన కుమారుడు సాయి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కాగా, దత్తాత్రేయ జ్ఞానేశ్వర్ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చేరడానికి గల కారణాలను ఆరా తీశారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జ్ఞానేశ్వర్ కు దత్తాత్రేయ సూచించారు. ఇద్దరు వారి మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న మిత్రుత్వాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే సమకాలీన రాజకీయ పరిస్థితులపై నేతలు ముచ్చటించారు. కాసాని నివాసంలో ప్రముఖ విద్యావేత్త బండారి శ్రీనివాస్, టీటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్‌ముదిరాజ్, టీటీడీపీ మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మేకల భిక్షపతి ముదిరాజ్, జగదీష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు తలారి శ్రీకాంత్, మన్నే రాజు, ఘని బాయ్ తదితరులు కలిశారు.

# నిరుద్యోగ భృతి మరిచిన కేసీఆర్

- పథకాల ప్రకటన తప్ప అమలు ఏదీ?
- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెప్తరు
- బీజేపీ నేత గూడూరు నారాయణరెడ్డి

**విశాల భారతి, హైదరాబాద్ :** సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను మోసం చేసి, మోసపూరితమైన నాయకుడిగా మిగిలిపోయారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ఆరోపించారు. ఐదేండ్లుగా అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,016 భృతి ఇస్తామన్న హామీని సీఎం విస్మరించారని ఆయన మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ లో పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగ యువతకు సీఎం రూ. వేల కోట్లు అప్పు ఉన్నారని, దాదాపు 30 లక్షల మంది యువకులు ఉపాధి కోసం టీఎస్‌పీఎస్సీలో తమ పేర్లను నమోదు చేసుకున్నారని, వీరంతా నిరుద్యోగ భృతికి అర్హులు అన్నారు. ఈ లెక్కన ప్రతి నెలా ఇవ్వాల్సిన భృతిని లెక్కిస్తే, డిసెంబర్, 2018 నుంచి ప్రతి నెలా ప్రభుత్వం రూ.934 కోట్లు బకాయి పడుతుందని ఆయన వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ మేనిఫెస్టో ద్వారా అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు రూ.3,016 నిరుద్యోగ భృతి ఇస్తామని అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కె.చంద్రశేఖరరావు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఈ పథకాన్ని అమలు చేయడంలో ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమై వాయిదా వేస్తూనే ఉన్నారని ప్రతిపక్షాలు, సామాజిక సంస్థలు ఒత్తిడి చేసినప్పుడల్లా సీఎం తేదీని ప్రకటించి మళ్ళీ మరిచిపోయారని అన్నారు. ప్రభుత్వం కొంత నిధులు కేటాయించినా విడుదల కాలేదని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, లక్షలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేట్ లోనూ ఉద్యోగాలు లేకుండా పోయారని ఆయన అన్నారు. వీరిలో ఎక్కువ మంది చిన్నాచితకా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, 2022 నాటికి తెలంగాణలో నిరుద్యోగిత రేటు దాదాపు 8 శాతానికి చేరుకుందని, ఉద్యోగాల కల్పన ఎక్కడా లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి నెల సుమారు 3 లక్షల మంది పట్టభద్రులు నిరుద్యోగులు చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది కేవలం 80 వేల ఉద్యోగాలకు మాత్రమే రిక్రూట్ మెంట్ ప్రకటించిందని, ఇది కంటితుడుపుగా ఏమీ లేదని విమర్శించారు. ఈ రిక్రూట్ మెంట్ ప్రక్రియ కూడా కోర్టు కేసులు, లీకేజీలు తదితర ఆరోపణలతో నత్తనడకన సాగుతోందని రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రెండో టర్మ్ మరో మూడు నెలల్లో ముగియనున్నప్పటికీ రాష్ట్రంలో ఉపాధి విధానాన్ని ప్రకటించడంలో విఫలమైందని నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. "ముఖ్యమంత్రి కేవలం ఎన్నికల రాజకీయాలపైనే మక్కువ కలిగి ఉన్నారని, రాష్ట్రం కోసం ఒక విజన్‌తో బయటకు రావడానికి ఎప్పుడూ రాలేదని. ఏ రంగానికీ పాలసీ లేదు. నీళ్లు, నిధులు, నియమాలు (నీళ్లు, నిధులు,



ఉద్యోగాలు) కోసం తెలంగాణ ఉద్యమం సాగిందన్న విషయాన్ని సీఎం మర్చిపోయారని ఆయన దుయ్యబట్టారు. పథకాలను ప్రకటించడంలో చూపిన ఉత్సాహం అమలులో చూపడం లేదన్నారు. బీసీ బంధు, గృహలక్ష్మి తదితర పథకాలను సీఎం ప్రకటించి నిధులు సమీకరించలేక చేతులు దులుపుకున్నారన్నారని అన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు సీఎం పావులు కదుపుతున్నారని ఇది ఎదురుదెబ్బ తగిలి చంద్రశేఖరరావు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలు అవుతారని అన్నారు.




# దోపిడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- రూ.100 కోట్లు ముడుపులు చెల్లించినందుకే ఈడీ విచారణ
- బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ల నుంచి బీఎస్పీలో భారీ చేరికలు

**విశాల భారతి, హైదరాబాద్ :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో రూ.100 కోట్ల అక్రమంగా ముడుపులు చెల్లించారనే ఆరోపణలతోనే ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ ఎదుర్కొంటోందని బహుజన్ సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దేవరకొండ, ఆర్మూరు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన వందల మంది బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల కార్యకర్తలు బీఎస్పీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి, దోపిడీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఓడించి ఇంటికి సాగనంపాలన్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ , డిండి లిఫ్ట్ఇరిగేషన్ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌రెండు పార్టీలు రహస్య అజెండాతో పోటీ చేయనున్నాయని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడ్డ దేవరకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేవరకొండ ప్రాంతంలో లంబాడీలు ఇంకా కన్న బిడ్డలను అమ్ముకునే దుస్థితి నెలకొందని వాపోయారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన నీలి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా వెంకటేశ్ చౌహాన్, గొలివాడ ప్రసన్న, పల్లికొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష హాల్లోనే కుప్పకూలిన టెట్ అభ్యర్థిని

- పరీక్షకు వెళ్లే తొందరలో మెట్లెక్కిన 8 నెలల నిండు గర్భిణి
- హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు
- మృతి చెందినట్లు ధ్రువీకరించిన వైద్యులు
- ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఘటన



**పటాన్ చెరు,విశాలభారతి:**

టెట్ పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోనే ఒక్కసారిగా కుప్పకూలి మృత్యువాత పడింది. ఈ విషాద ఘటన పటాన్ చెరు మండలంలోని ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, బాధితుల వివరాల మేరకు హైదరాబాదులోని గచ్చిబౌలి, ఇందిరా నగర్ కు చెందిన బంటు రాధిక(32) టెట్ పరీక్ష వ్రాసేందుకు భర్త అరుణ్ తో కలిసి శుక్రవారం ఉదయం పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులం పాఠశాలలోని పరీక్షా కేంద్రానికి వచ్చింది. రెండవ అంతస్తులోని పరీక్ష హాల్లోకి వెళ్లే తొందరలో ఎనిమిది నెలల నిండు గర్భిణి అయిన రాధిక కొంత వేగంగా మెట్లు ఎక్కుతు మొదటి అంతస్తుకు చేరుకునేసరికి కొంత ఆయాసంతో బీపీ ఎక్కువ కావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే అక్కడున్న వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి, భర్త అరుణ్ హుటాహుటిన కారులో ముత్తంగిలోని ప్రణం ఆసుపత్రి అక్కడి నుంచి పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు రాధిక అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతురాలికి రెండు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు గల ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భార్య మృతితో భర్త కన్నీరు మున్నీరయ్యారు. ఈ సంఘటనతో పరీక్ష కేంద్రంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# నవదీప్ కు ఊరట

- ఈ నెల 19 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

హైదరాబాద్,విశాలభారతి: తెలుగు చిత్ర పరిశ్రమలో కలకలం రేపుతున్న డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. నవదీప్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈనెల 19 వరకు నవదీప్‌ను అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ పోలీసుల ప్రకటనపై సినీ నటుడు నవదీప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నేను డ్రగ్స్ కన్జ్యూమర్ కాదు. డ్రగ్స్ తీసుకున్న అనటానికి ఎలాంటి మెడికల్ ఆధారాలు లేవు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండానే నేను పరారీలో ఉన్నట్టు పోలీసులు ప్రకటించారు. నా గురించి మీడియాలో తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను మానసిక ఒత్తిడికి గురి అవుతున్నాను. పోలీసుల స్టేట్‌మెంట్ నా కెరియర్ పై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కేసులో ఎలాంటి కస్టోడియల్ దర్యాప్తు అవసరం లేదు. నేను ఎప్పుడు డ్రగ్స్ తీసుకోలేదు." అని నవదీప్ తెలిపారు.



# వైద్య విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా

**నంద్యాల,విశాలభారతి:** వైద్య విద్యా రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ఖచ్చితమైన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ప్రారంభిస్తున్న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలుపూర్తయినప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే వుండేవని...ఈ నాలుగేళ్లలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మరో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి... నేడు 5 కాలేజీలు ప్రారంభించడం చారిత్రాత్మక విషయమన్నారు. గతంలో ఎవరూ ఆలోచన చేయని విధంగా సి.యం ముందు ఆలోచనతో వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యశ్రీ తో పాటు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణం కోర్టు సమస్యలు, అడ్డంకులు, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో అతి తక్కువ కాలంలోనే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో 52 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన నంద్యాల మెడికల్ కాలేజీ చారిత్రక కట్టడంగా నిలిచిపోనుందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, నంద్యాల ఎంపి.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# సీడబ్ల్యూసీ మీటింగ్స్ హిస్టారికల్

**మొదటిపేజీ తరువాయి**

కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్‌కి శంషాబాద్ విమానాశ్రయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్‌కి శంషాబాద్ మానాశ్రయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జైరాం రమేష్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి , భట్టి విక్రమార్క, ఇతర నేతలు చేరుకున్నారు. సభా వేదిక, ఇతర ఏర్పాట్లను నేతలు పరిశీలించారు. శుక్రవారం తుక్కుగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేపటి సీడబ్ల్యూసీ సమావేశం గేమ్ చేంజర్‌గా ఉంటుంది. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా మిగిలిపోతాయి. రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ఉంటుంది. ఈ




సమావేశానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో పాటు సభ్యులందరూ హాజరవుతారు. రేపటి సమావేశంలో 90 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఎల్లుండి జరగనున్న విస్తృత స్థాయి సమావేశంలో 159 మంది ప్రతినిధులు పాల్గొంటారు.18వ తేదీన కాంగ్రెస్ నేతలు తెలంగాణ వ్యాప్తంగా పర్యటిస్తారు. సోనియా ప్రకటించే గ్యారెంటీ స్కీముల ను ప్రజలకు వివరిస్తాం.ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలపై చర్చిస్తాం. తెలంగాణతో పాటు ఎన్నికలు జరగనున్న అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుంది.ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఇచ్చాం.తెలంగాణ అత్యంత అవినీతి రాష్ట్రంగా మారింది.మోదీ, కేసీఆర్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారుఇండియా కూటమిని ప్రజలు ఒక హోప్‌గా చూస్తున్నారు. మణిపూర్ మండిపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ కనీసం బాధ్యతగా వ్యవహరించలేదు.రాష్ట్రాలు ఇబ్బందులు పడుతుంటే నేషనలిజం గురించి మాట్లాడే బీజేపీ జాతీయత ఎక్కడపోయింది? పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ వ్యూహం ఏదైనా మేం ఎదుర్కుంటాం. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే. కేసీఆర్‌కి ముస్లిం ఓట్లు కావాలి కాబట్టి.. బీజేపీకి వ్యతిరేకం అనే కలర్ ఇస్తున్నాడు.బీఆర్ఎస్, బీజేపీ అన్నదమ్ముల లాంటివి. తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.పలు పార్టీల కీలక నాయకులు సైతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.' అంటూ కేసీ వేణుగోపాల్ విమర్శించారు.



## ఎంబీబీస్ విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శేఖర్ కుమార్తె రేణుక కాకతీయ యూనివర్సిటీ లో ఎంబీబీస్ సెకండ్ ఇయర్ చదువుతుంది. విద్యార్థిని నిరుపేద కుటుంబం కావడంతో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పరిస్థితి ని వివరించగా స్పందించిన ఎమ్మెల్యే రూ.50 వేల రూపాయిలను విద్యార్థినికి అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో చిన్న కాపర్తి గ్రామ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ రుద్రారపు బిక్షపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెర్క సైదులు మరియు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మహిళ విభాగం జిల్లా కన్వీనర్ గా పార్వతి



**మహబూబాబాద్ /మరిపెడ, విశాల భారతి:** బిఎస్పీ మహిళ విభాగం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ గా మరిపెడ మండలంలోని వెంకట్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ గతంలో బిఎస్పీ మహిళ విభాగం మరిపెడ మండల కన్వీనర్ గా,ప్రస్తుతం బిఎస్పీ మహిళ విభాగం డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తు పార్టీ నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతంకోసం చురుకుగా పనిచేస్తున్నందుకు జిల్లా మహిళ కన్వీనర్ గా నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ మాట్లాడుతూ నామీద నమ్మకంతొ నాకు జిల్లా కన్వీనర్ గా అవకాశం కల్పించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి, నా నియమానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ మరియు వివిధ మండలాల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహిళ విభాగ రాష్ట్ర ఇంఛార్జి శీలం అనిత రెడ్డి గారికి, రాష్ట్ర మహిళ విభాగ కన్వీనర్ నర్రా నిర్మల గారికి, అలాగే ఉత్తర తెలంగాణ మహిళ విభాగ కన్వీనర్ అక్కినపల్లీ శిరీష గారికి, వరంగల్ జోనల్ మహిళ విభాగ కన్వీనర్ అడ్లూరి పద్మ గారికి ప్రత్యేకముగా ధన్యవాదములు తెలిపారు.అలాగే డోర్నకల్ లో తనతో పాటు పని చేస్తు చేదోడు వాదొడు గా ఉంటున్న జిల్లా మహిళ విభాగ కో కన్వీనర్ నవత గారికి, దంతాల పల్లీ మహిళ విభాగ కన్వీనర్ దర్షణాల మమత గారికి, మరిపెడ మండల మహిళ విభాగ కన్వీనర్ లు జినక సువార్త గారికి, చిత్రాల శిరీష గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.జిల్లాలో మహిళ విభాగ నిర్మాణంలొ భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిలలో పూర్తి కమిటీలు వేస్తు అందరికి అందుబాటులో ఉంటూ అందరిని కలుపుకొని నిరంతరం ఉద్యమిస్తానని అన్నారు.అలాగే పార్టీ నిర్మాణంలో భాగముగా బూత్ కమిటీ లను బలోపేతం చేసి డోర్నకల్ గడ్డ బహుజనుల అడ్డ అని నిరూపించి దొరల గడిలలో బంది అయిన బహుజన నాయకులను విముక్తి చేస్తాము అని తెలిపారు.



## కోతులబాద్ లో కాంగ్రెస్ కొత్త కమిటీ ఎన్నిక

**పాలకుర్తి , విశాల భారతి:** జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం జనగాం జిల్లా పాలకుర్తి మండలం కోతులబాధ గ్రామం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా వల్లాల కుమారస్వామి ఉపాధ్యక్షులుగా గాదరి మల్లయ్య కొల్లు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగిలకత్తుల కేదారి కార్యదర్శిగా దాసరి కొమురయ్య, యూత్ అధ్యక్షులుగా గాదరి రవికుమార్ యూత్ ప్రధాన కార్యదర్శిగా గాదరి చిరంజీవి బిసి సెల్ అధ్యక్షులుగా కొండూరి అంజయ్య కిసాన్ సెల్ అధ్యక్షులుగా చిలుముల నర్సయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మేడ మహేందర్ మహిళ అధ్యక్షులుగా గాదరి ఎల్లమ్మ ప్రధాన కార్యదర్శిగా గాదరి రేణుక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ" వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లులకు 5 లక్షల రూపాయలు, ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అంతమందికి పింఛన్ కౌలు రైతులకు సంవత్సరానికి ₹12,000 రూపాయలు 500/రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఉద్యోగ అవకాశాలు కల్పన నిరుద్యోగ భృతి అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమురోజు సోమన్న, తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ పాలకుర్తి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, సామ మల్లారెడ్డి గ్రామ సీనియర్ నాయకులు గాదరి సోమయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి

**వాజేడు, విశాల భారతి** : ములుగు జిల్లా వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం గ్రామానికి చెందిన కొండపర్తి రిషిత 8 సంవత్సరాలు రెండు రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండగా వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం భద్రాచలం ఆస్పత్రికి తరలించారు అక్కడ కూడా ఆమె ఆరోగ్యం నయం కాకపోవడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందడంతో సొంత గ్రామమైన ములుగు జిల్లా వాజేడు మండలం గొల్లగూడెం గ్రామానికి తన మృతి దేహాన్ని తరలించారు.

# సీతక్క మీద అసత్య ప్రచారాలు మానుకోవాలి

**కాంగ్రెస్ యువనేత షేక్ ఆరీఫ్ పాషా**



**మణుగూరు, విశాల భారతి :** సీతక్క పినపాక నియోజకవర్గంలో అడుగుపెడితేనే వెన్నులో వణుకు పుడుతుందా, రేగా కాంతారావు..? సీతక్క మీద అసత్య ప్రచారాలు మానుకోవాలని మండల కాంగ్రెస్ యువనేత షేక్ ఆరీఫ్ పాషా అన్నారు. శుక్రవారం నాడు మణుగూరు మండల కేంద్రంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజుల క్రిందట పినపాక నియోజకవర్గం మణుగూరు మండలానికి జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు శాసనసభ్యురాలు ధనసరి సీతక్క రాజకీయ యాత్ర కాకుండా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా దీన్ని జీర్ణించుకోలేని స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు సీతక్క మీద విమర్శలు చేయడం హాస్యస్పదంగా ఉంది అన్నారు. తమ నియోజకవర్గం అయిన పినపాక లో చేయలేని అభివృద్ధి పక్క జిల్లా అయన ములుగు నియోజకవర్గంలో చేస్తాను సీతక్క ని ఓడిస్తాను అనడం ఎంత వరకు కరెక్ట్ అనేది రేగ కాంతరావు ఆత్మ అభిమానానికి వదిలేస్తున్నాం అన్నారు. కరోనా కష్ట కాలం నుండి ఒక ఆదివాసి ఎమ్మెల్యేగా ఒక ఆదివాసి మహిళా నాయకురాలిగా ములుగు నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్ర ప్రజలకు అనేకమైన సమస్యల్లో తన వంతు భాగస్వామ్యం అయి సమస్య పరిష్కారానికి కృషి చేసే ఘనత సీతక్కది తెలంగాణ ఆడబిడ్డ సీతక్క మీద చేసినటువంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నీ హెచ్చరించారు. అదేవిధంగా తమ మండలమైన కరకగూడెంలోనే ఏం అభివృద్ధి లేదు మరో పక్క నియోజకవర్గంలో అభివృద్ధి చేపిస్తామని మాయ మాటలు మాట్లాడడం నియోజకవర్గ ప్రజలకు విడ్డూరంగా ఉంది అన్నారు. అదేవిధంగా చూసుకుంటే అధికార పార్టీలో ఒక జిల్లా అధ్యక్ష హోదాలో ఉండి ఒక మహిళ నాయకురాలు పైన విమర్శలు చేయడము ఎంతవరకు సమంజసం అనేది నియోజకవర్గ ప్రజలు జిల్లా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు అని తెలిపారు. ఏది ఏమైనా రేగా కాంతారావు, సీతక్క రాజకీయ యాత్ర కాకుండా మణుగూరు వస్తేనే మీకు వెన్నులో వణుకు పుడుతుంది అదే సీతక్క పార్టీ ప్రచారం మీద వస్తే మీరు ఓడిపోతారని భయం మీకు చాలా ఉందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా మరొకసారి సీతక్క మీద విమర్శలు చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సీతక్క అభిమానులు గాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులు ఎవరూ ఊరుకునే ప్రసక్తి లేదని ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నామ రాణి, కాంట్రాక్ట్ వర్కర్స్ బ్రాంచ్ సెక్రెటరీ పొదిళ్ల వీరభద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట నరసన్న, యువజన కాంగ్రెస్ నాయకులు జిలకర నరేష్, కట్టా రవి, సంధ్యపోగు కళ్యాణ్, గంటా రాము నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోడుతూరి ఈశ్వర్, నందు, వేపూరి తరుణ్, హరి, తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు గడువును పెంచాలి

**చిట్యాల, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు ఉందని, దాన్ని ఈ నెలాఖరు వరకు పొడిగించాలని జిల్లా యువజన సంఘుల సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు చదువు, ఇతర అవసరాల నిమిత్తం ప్రతినెలా రూ.4వేలు ఆర్థికసాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయం అని ఈ పథకం లబ్ధి పొందాలంటే దాదాపు పది రకాల డాక్యుమెంట్లను దరఖాస్తుకు జతచేయాల్సి ఉంటుందన్నారు. రెవెన్యూ అధికారులు సకాలంలో ఈ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఎక్కువ మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే దరఖాస్తు గడువును ఈనెలాఖరు వరకు పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.





# నేటి స్టూడెంట్లే భవిష్యత్ సైంటిస్టులు

**పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో కలిసి మాట్లాడారు వారి ప్రయోగాత్మక ప్రయోగాలను పరిశీలించారు వాటి తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు ఆయా విద్యార్థులను మంత్రి అభినందించారు అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ" నేటి తరగతి గదుల్లోనే రేపటి భారత భవిత తీర్చిదిద్దబడుతున్నదని అందుకు ఉపాధ్యాయులు ఊతంగా ఉండాలని చెప్పారు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి విద్యార్థులకు గైడ్లుగా వ్యవహరించాలి సమకాలీన పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ భవిష్యత్తు అంచనాలతో విద్యార్థులను ఆయా రంగాల్లో తీర్చిదిద్దాలని కోరారు ప్రపంచంలో ఎవరికీ అందని చందమామను మనం చంద్రయాన్ ద్వారా చేరిన విధానం సూర్యుడిపై ప్రయోగాలు చేయడానికి పంపిన ఆదిత్య రాకెట్ వంటి పలు అంశాలను విద్యార్థులకు చెబుతూ విద్యార్థులు సైంటిస్టులుగా రాణించాలని చెప్పారు గూడూరు ప్రాంతం నుండి కూడా సైంటిస్టులు ఉన్నారని వివరించారు విద్యార్థుల ప్రయోగాలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు సైన్స్ ఫేర్ ను నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు సైన్స్ ఫేర్ లో ఉత్తమ ప్రయోగాలను ప్రదర్శించిన విద్యార్థులకు మంత్రి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులది

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న

**పాలకుర్తి , విశాల భారతి:** తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 3 వేల గ్రామాల్లో భూస్వాములను తరిమి కొట్టి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న , మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని జీడి సోమ నర్సయ్య స్మారక స్థూపం వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి సీపీఎం జెండాను ఆవిష్కరించి అనంతరం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" సాయిధ పోరాటంలో సుమారు 4000 మంది ప్రాణాలు కోల్పోయారని అప్పట్లో భూస్వాములు అన్ని రకాల కులస్తులతో వెట్టి చాకిరి చేయించుకున్నారన్నారుఈ క్రమంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఎర్రజెండా ఆధ్వర్యంలో కమ్యూనిస్టులు పోరాటం చేశారని తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాల్లో ఒకటిగా గుర్తింపు వచ్చింది అని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటంగా వక్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. షేక్ బంధంగి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా ఆనాడు పోరాటం చేశారని గుర్తు చేశారు. మతాలకతీతంగా భూమికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాంకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేశారని ఏదైనా పోరాటం చేసిన చరిత్ర బీజేపీ కి ఉన్నదా అని ప్రశ్నించారు. సాయుధ పోరాట త్యాగాన్ని వారి అమరత్వాన్ని ఈనాటి యువతకు తెలియజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం నాయకులు తోటరాజు సోమ నర్సయ్య కుటుంబ సభ్యులు జీడి రవీందర్ జీడి సోమేశ్వర్ జీడి హరీష్, జీడి శివాజీ ముద్దర బోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గణేష్ కు సన్మానం

**సైదాపూర్, విశాల భారతి:**నూతనంగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా వెన్కేపెల్లి సర్పంచ్ కొండ గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు సర్పంచుల పోరం మండల ఉపాధ్యక్షురాలు సోమారం సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పైడిమల తిరుపతి గౌడ్, సోమారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల సురేష్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ గడ్డం అబ్బయ్య, పాకాల రమేష్, కాశపాక కుమార్, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత విధానాలను వ్యతిరేకించండి

**నంద్యాల,విశాలభారతి:**

రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల పై పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కక్షపూరిత విధానాలకు వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 17న స్థానిక సిపిఐ కార్యాలయంలో జరుగు వామ పక్ష అఖిలపక్ష పార్టీల తో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించు రౌండ్ టేబులసమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ అడ్డుపెట్టుకొని ప్రజాసామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రభుత్వ వ్యతిరేకంగా మాట్లాడిన నిరసనలు తెలిపిన ఆందోళన నిర్వహించిన వారిపై పోలీసులతో అక్రమంగా అరెస్టు చేస్తూ గృహనిర్బంధాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యాలు చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించు రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలుగుదేశం. కాంగ్రెస్. జనసేన. పార్టీలతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత విధానాలను వ్యతిరేకించండి.

# సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

- బీజేపీ, బీఆర్ఎస్ లకు సంబంధం లేదు
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

**మోతె, విశాల భారతి:** తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకుఎలాంటి సంబంధం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు అన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మోతె మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఇండ్ల మల్సూర్ స్మారక స్థూపానికినివాళి అర్పించారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ, పీడనల నుండి విముక్తి కలిగిందన్నరు. నిజాం పాలనలో భూములన్నీ దొరలు,జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని,వారికి వ్యతిరేకంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందన్నారు. సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని




బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణ రెడ్డి,భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ ఆ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. ఆనాడు పల్లెల్లో దొరలు జమిందార్లు చేస్తున్న ఆగడాలను ఎదిరించి పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు లదేనని అన్నారు.ఎన్నికల్లో ఓట్ల కోసం హిందూ మతాన్ని రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం,రైతులకు మద్దతు ధర,రాజ్యాంగ పరిరక్షణ,మహిళా రిజర్వేషన్లు,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలపై పోరాటాలు సాగించాలని ప్రజలను కోరారు. వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించడం కోసం ఆనాడు నిజాం నవాబును తరిమికొట్టిన స్ఫూర్తితో దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోడీని గద్దె దించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నిజాం లొంగిపోయేలా పోరాడిన కమ్యూనిస్టుల త్యాగాలను గుర్తించకుండా బీజేపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్ వంటి పార్టీలు తామేదో చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. ఇంతకుముందు పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుంట గాని ఏసు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోతె మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, గోపయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, కిన్నెర పోతయ్య,కక్కిరేణి సత్యనారాయణ,గుగులోతు కృష్ణ,బూడిద లింగయ్య, సిపిఎం మోతే గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను, నాయకులు అండం వెంకటమ్మ, మేకల పుష్ప, తురక నాగమ్మ, గురజాల గంగాధర్, దోసపాటి చిన్న శ్రీను, కుశన పెల్లి మోహన్, దోసపాటి తిరుమల్, బానోతు గోల్, శంకర్, శీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**నడిగూడెం, విశాల భారతి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లపురం లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ. ఉపాధ్యాయు లుగా. అవార్డు పొందిన. షేక్. అబ్దుల్ అజీజ్ ను శుక్రవారం పాఠశాలలో ఘనంగా. సన్మానించారు.ఈ కార్యక్రమంలో.గ్రామ సర్పంచి వట్టికూటి చంద్రయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్. సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగరాజు, ఉపాధ్యాయులు ఎం శ్రీను, పి మధుసూదన్ రెడ్డి, వి ఎల్ ఎన్ చారి, కె అండాలమ్మ, షేక్ జరీనా, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## నూతన సచివాలయ భవనం పరిశీలన

**భద్రాచలం, విశాల భారతి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, గుండాల కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని గుండాల ఎంపిటిసి గొంగటి వెంకట రామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధ ఆదినారాయణ, పరిశీలించడం జరిగింది. కాంట్రాక్టర్ తో బిల్డింగ్ నాణ్యత గురించి చర్చించి ఎప్పుడు పూర్తవుతుంది అని అడగ్గా వీలైనంత త్వరలోనే పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్రా తో ఫోన్లో మాట్లాడటం జరిగింది. రవీంద్ర కూడా రెండు నెలల సమయంలోపు అయిపోవచ్చు అని చెప్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండి రాము, మరియు కాంట్రాక్టర్ పాల్గొన్నారు



## సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సీఎంపీఎఫ్ పాస్ బుక్ లు ఇవ్వాలి

**మణుగూరు, విశాల భారతి :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, కొత్తగూడెం ఇల్లందు ఏరియాలలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి 2023 మార్చి వరకు జమ వివరాలతో కూడిన వార్షిక సీఎం పిఎఫ్ పాస్ బుక్కులు అందజేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పీ వి కాలనీ కమ్యూనిటీ హాల్ లో సీఎం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ 2020 21 వార్షిక సివిల్, పర్చేజ్, పార్కులు, గెస్ట్ హౌస్ లు, స్టోర్స్ , మ్యాక్స్ సొసైటీ ఇలా ఇంకా కొంతమంది కాంటాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ బుక్కుల వివరాలు అందజేయాల్సి ఉందన్నారు, అదేవిధంగా 2021 22,202223 రెండు సంవత్సరాల వార్షిక జమ వివరాలతో కూడిన పిఎఫ్ పాస్ బుక్కులు కూడా త్వరగతిన పూర్తి చేసి అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, అలాగే చనిపోయిన లేదా అనారోగ్యంతో పని మానివేసిన కాంటాక్ట్ కార్మికులకు సంబంధించిన పిఎఫ్ వాపస్ (రిటర్న్) సొమ్ము త్వరగా అందజేయాలి అన్నారు, ఇటీవల కొత్తగా పనులలో చేరిన కాంటాక్ట్ కార్మికులందరికీ పిఎఫ్ నెంబర్ ఇవ్వాలి ,సింగరేణి నర్సరీలు, వాషింగ్ ప్లాంట్ సిల్ట్ లిఫ్టింగ్ కాంట్రాక్ట్ వర్కర్లకు కూడా సి ఎం పి ఎఫ్ వర్తింప చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అమలు చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న కాంటాక్ట్ కార్మికుల పెన్షన్ సమస్యలు కూడా పరిష్కరించాలని, ప్రైవేటు కన్వీనేన్స్ వాహన డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు బి హాథీరామ్, కే నాగేశ్వరరావు ఐ గోపి, ఎస్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## పల్లె దావకాన శంకుస్థాపన చేసిన సర్పంచ్

**తుంగతుర్తి, విశాల భారతి:** తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ పల్లె దావకాన శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పల్లె దావఖాన వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎంపీటీసీ వంటల కృష్ణ, తుంగతుర్తి మండల రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి డి.రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాసరెడ్డి, వార్డ్ మెంబర్లు ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 'ఇండ్ల స్థలాల ప్లాట్లు పంచాలి'


**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత మే నెలలో ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరించినారు, గ్రామసభ పెట్టి 130 సెలెక్ట్ లిస్టు పెట్టారు, దీనిలో 80 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు మిగిలిన వారికి తరువాత ఇస్తాం అని తెలిపారు కానీ ఈ రోజు దాకా కూడ వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. అదిగో ఇస్తాం, ఇదిగో ఇస్తాం అని సామాన్య పేద ప్రజలకు ఆశ చూపిస్తున్నారు గానీ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు, కాబట్టి స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిగారు,మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్య పై దృష్టి సారించి త్వరగా అందరకీ 130 మంది లబ్ధిదారులకు ఒకే సారి ప్లాట్ల పంపిణీ చేయాలని కోరుకుంటున్నామని ఇంకా ఇళ్ల స్థలాలు రాని వారు కూడ ఉన్నారు . ఇంకా మిగిలిన స్థలం ను కూడ వారికి పంచాలని కోరుతున్నామని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము పూలే, కొమ్ము కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

- ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, విశాలభారతి :** పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. వేములపల్లి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన 100 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయా యని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం ,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు.రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయ ని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు, రామచంద్రు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి

**దేవరకొండ, విశాలభారతి :** చందంపేట మండలం గన్నెర్లపల్లి తండాకు చెందిన రమావత్ కోటేశ్వర్ అక్టోబర్ నెలలో 6వ తేది నుండి 11 వరకు నేపాల్ రాజధాని ఖట్మాండ్ పట్టణంలో జరిగే అంతర్జాతీయ విల్ చైర్ క్రికెట్ ఆసియా కప్ క్రీడలో భారత్ నుండి పాల్గొనే జట్టుకి ఎంపికయ్యాడు. దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ కోటేశ్వర్ ని అభినందించి ఆర్థికసాయాన్ని అందించారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ యువకులు క్రీడలలో రాణించాలని, మానసిక, శారీరక దారుఢ్యం కలిగిన యువకులతోనే శక్తివంతమైన దేశ నిర్మాణం జరుగుతుందని అన్నారు. సరైన వసతులు లేకపోయినా అంగవైకల్యాన్ని లెక్క చేయకుండా కోటేశ్వర్ స్వశక్తితో రాణించి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా అభినందించారు. నేటి తరం యువకులకు కోటేశ్వర్ ఒక ప్రేరణ నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చింత కుంట్ల రాకేష్, సోమలింగం, ప్రేమ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ నమోదుపై అవగాహన

**తహసీల్దార్ నాగేశ్వరరావు** నడిగూడెం, విశాల భారతి : ఓటర్ నమోదు పై యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తాసిల్దార్ టీ నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్ ఓటర్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నూతన ఓటరుగా నమోదు చేసుకున్నవారు తమ పేరు నమోదు అయినదో లేదో చెక్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినందున ప్రతి ఓటర్ చెక్ చేసుకోవచ్చన్నారు. ఈనెల 19 వరకు 18 సంవత్సరాల నిండిన యువత నూతన ఓటర్ గా నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఆన్లైన్ ద్వారా గాని మీ ప్రాంత బియల్ఓ ల ద్వారా గాని నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపాలరావు, ధరణి ఆపరేటర్ వెంకయ్య, బి ఎల్ ఓ లు సవిత, కవిత, నాగేశ్వరరావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

తుంగతుర్తి, విశాల భారతి: తుంగతుర్తి మండల కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసం లో తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండా రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ ప్రవేశపెట్టే పథకలను ప్రజల్లోకి వెళ్లి విధంగా కార్యాచరణ ను సిద్దం చేసినట్టు వారు తెలియజేశారు , గ్రామ గ్రామ న పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు , వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం లో అభ్యర్థి ఎవ్వరూ అయిన మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ నాయకత్వం లో పార్టీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా పని చేయబోతుంది అన్నారు. రాష్టం ఇచ్చిన సోనియమ్మ కు మనం అండగా ఉండాలి రైతన్నాలకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి పేదవారికి 5 లక్షల రూపాయలు నిరుద్యోగులకు ఏకకాలంలో ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరం లోనే 2 లక్షల. ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4 వేల భృతి అందిస్తాం,రైతన్న లకు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని గ్రామాలలో రైతులకు ఈ ఐదు హామీలను వివరించాలి అని అన్నారు . 17తేదీన జరగబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్, నాగారం మండల కోఆర్డినేటర్ *కొలిపాక సాయి, తుంగతుర్తి మండల కోఆర్డినేటర్ *చింతకుంట్ల హరీష్, మద్దిరాల మండల కోఆర్డినేటర్ *మహేష్, జాజిరెడ్డిగూడెం మండల కోఆర్డినేటర్ *జయంత్, మోత్కూరు మండల కోఆర్డినేటర్ *బందెల రవి, నుతనకల్ మండల కోఆర్డినేటర్ *బోల్క సైదులు, అడ్డగుదూర్ మండల కోఆర్డినేటర్ *నవీన్, శాలిగౌరారం మండల కోఆర్డినేటర్ *అనిల్పాల్గొన్నారు.

పల్లె దావకాన శంకుస్థాపన చేసిన సర్పంచ్ మిట్టగడ్పుల అనోక్

**అన్నారం గ్రామంలో..**

తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ పల్లె దవాఖాన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పల్లె దావఖాన వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎంపీటీసీ వంటల కృష్ణ, తుంగతుర్తి మండల రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి డి.రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాసరెడ్డి, వార్డ్ మెంబర్లు ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

విశాల భారతి: పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గవ్యాంతపూజలు చండిక అమ్మవారికి అమ్మవారికి పంచామృత అభిషేకములు విశేషాలంకరణ శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము బిల్వార్చన కుంకుమార్చన తులసి అర్చన పరివార దేవత హవనములు పూర్ణాహుతి మహా అన్నపూజ నీరాజనమంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో



భాగం లక్ష్మీ ప్రసన్న ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అర్చకులు ధర్మకర్తలు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# హిందీ దివస్ వేడుకలు

**చౌటుప్పల్ టౌన్, విశాలభారతి:** చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల లో శుక్రవారం హిందీ దివస్ వేడుకను జరుపుకున్నారు. హిందీ భాష ప్రాముఖ్యత గురించి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. విద్యార్థులకు శుక్రవారం హిందీ దివస్ పురస్కరించుకొని వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస, పోటీలను నిర్వహించడం జరిగినది హిందీ భాష జాతీయ భాష. కావున ఈ భాషను నేర్చుకోవడం చాలా అవసరమని ప్రిన్సిపల్ సరోజమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కల్లుగీత కార్మికుల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి** : ఈ నెల 22న ఇందిరా పార్క్‌వద్ద కల్లుగీత కార్మికుల మహా ధర్నా నిర్వహించనున్నారు. కావున వేలాదిగా కల్లు గీత కార్మికులు తరలి రావాలని శుక్రవారం యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రాగిరి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన కల్లు గీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాటిచెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందల మంది చనిపోవడం కాళ్లు చేతులు విరగడం నడుము పడిపోవడం జరుగుతుంది రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని మోకులు ఇవ్వాలని సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని 2023 24 బడ్జెట్లో కల్ళు గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నాము దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా గీత కార్మికులు ఈ మహాధర్నాని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, బత్తుల లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మారగోని అశోక్, పల్సం స్వామి, శంకరయ్య, ఉయ్యాల రాములు, ముగుదాల రాములు, లింగయ్య, రాములు, లక్ష్మయ్య, సతీష్, నారాయణ, ఈశ్వరయ్య, అంజయ్య, పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆఫీసర్లకు వినతి

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి :** తాళ్ల సింగారం రెవెన్యూ గ్రామ పరిధిలో గల సర్వే నెంబరు 15లో ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్నందున సదరు భూమిని గ్రామ ప్రభుత్వ అవసరాలకు, ఇండ్ల స్థలాలకు డబుల్ బెడ్ రూమ్‌లకు స్మశాన వాటికకు ఉపయోగించాలని గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 15 ఏందో ఎకరం 10 గుంటల ప్రభుత్వ భూమిని ఎవరికి ఏ అవసరం కొరకు కేటాయించలేదు మట్టి భూమి యందు అక్రమాలు జరగకుండా ఆపాలని మరియు జరిగిన అక్రమాలను తొలగించి ఇట్టి భూమిని ప్రభుత్వ అవసరరం గ్రామ అవసరాల కొరకు కేటాయించాల్సిందిగా తాళ్ల సింగార గ్రామ ప్రజల అవసరం కొరకు మాత్రమే సింది ఆ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరి నరసింహ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొంగు నరేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనకొండ కిష్టయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదరి నరసింహ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూరపల్లి శేఖర్, బాతరాజు తరుణ్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి 'ఎర్రబెల్లి'

**దేవరుప్పుల, విశాల భారతి:** మండల సింగరాజుపల్లి గ్రామం అన్నారపు సోమన్న (33) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంత చిన్న వయసులోనే మరణించడం దురదృష్టకరమని అని తన ఇద్దరి పిల్లల చదువుకు, వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. వారి వెంట పాల్గొన్న వారు జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి, ఎంపీపీ బసవ సావిత్రి మల్లేష్ గౌడ్, లింగాల రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, జోగు సోమరాజు, అన్నారపు స్వరూప,యాదగిరి, పచ్చ ఎల్లప్ప, కత్తుల సోమిరెడ్డి, కొమ్ము రాములు, మేకపోతుల రవి, జటంగి వీరన్న, రాపాక రోషాలు, చింతకింది మహేష్, మేడ రాజు, జాటోత్ మోహన్, భానోత్ నవీన్ నాయక్, మేడ రాములు, అన్నారపు సందీప్, తదితరులు ఉన్నారు.



# బలిజలను ఓబీసీలో చేర్చాలి

■ **వీరశైవ లింగాయత్ సంఘ రాష్ట్ర కార్యదర్శి సోమేశ్వర్**

**మహబూబాబాద్/తొర్రూరు, విశాల భారతి** : బలిజలను కేంద్ర ప్రభుత్వ ఓబిసి జాబితాలో చేర్చాలని వీరశైవ లింగాయత్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ కోరారు. దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్, ఇతర బలిజ సంఘ నాయకులు శుక్రవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ నాయకులతో కలిసి సోమేశ్వర్ పలు సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకువచ్చారు. సోమేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ లను బీసీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. అప్పటి నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో వీరశైవ లింగాయత్ లు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా లబ్ది పొందుతున్నారన్నారు. కేంద్ర ఓబీసీ జాబితాలో బలిజ కులానికి చోటు లేనందువల్ల విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీసీ కొరకు తీవ్ర ప్రయత్నాల్లో భాగంగా రెండు పర్యాయాలు జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున మహాధర్నా, దీక్షా కార్యక్రమాలు చేపట్టామన్నారు. బలిజలను కేంద్ర జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం ఎన్సీబీసీ ప్రతినిధులు ఈ రెండు పర్యాయాలు విచారణ చెపట్టారని గుర్తుచేసారు. జాతీయస్థాయిలో రిజర్వేషన్ లేకపోవడం వల్ల విద్యా, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామన్నారు. రిజర్వేషన్ లేకపోవడం వల్ల బలిజలకు నీట్, కేంద్రీయ, నవోదయ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. బలిజ సంఘ నాయకుల విజ్ఞప్తిని క్షుణ్ణంగా విన్న రాష్ట్రపతి బలిజ కులాన్ని కేంద్ర జాబితాలో చేర్చే అంశంపై ప్రధాని, కేంద్రమంత్రివర్గంతో చర్చిస్తానని... జాబితాలో చేర్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తానని రాష్ట్రపతి హామీనిచ్చారు.



# కేసీఆర్ ఫొటోకు క్షీరాభిషేకం

**భద్రాచలం, విశాల భారతి :** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భద్రాచలం పట్టణాభివృద్ధి కోసం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దానికి గాను చర్ల రోడ్డులోగల బిఆర్ఎస్ కార్యాలయం నందు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఎన్నోఅభివృది ఫలాలు పార్టీ కార్యకర్తలకు అందేవిధంగా కృషిచేయాలని అభివృద్ధి అనేది జరిగితే అది కెసిఆర్ ద్వారే జరుగుతుందని, కార్యకర్తలను ఉద్దేశించే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎండీ నవాబు, నర్ర రాము, కార్యదర్శి బొంబోతుల రాజీవ్, దుర్గగుడి అధ్యక్షులు చింతాడి రామకృష్ణ, దిశా కమిటీ మెంబెర్ లకావత్ వెంకటేశ్వర్లు, అభయ ఆంజనేయస్వామి గుడి అధ్యక్షులు తాళ్ల రవికుమార్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీను, కార్యదర్శి కాపుల శ్రీను, డివిజన్ యూత్ నాయకులు లోకేష్, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, మాచినేని భాను, వార్డ్ మెంబెర్ మామిళ్ళ రాంబాబు, మహిళా నాయకురాలు పిట్టల లక్ష్మి కాంతం, మాదిరి పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మధు



**సూర్యాపేట, విశాల భారతి :** సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామానికి చెందిన గండమళ్ళ మధును తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం మాల జనసేన రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ మాలజనసేన ఆధ్వర్యంలో దళితులకు అండగా ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను అందరికి అందేలా కృషి చేయాలని అందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పధకాల పట్ల అవగాహనా కల్పించాలని కోరారు. ఎక్కడైనా ఎప్పుడైనా దళితులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. సంస్థ నియమ నిబంధనలు పాటించి మాల జనసేనను అన్ని గ్రామాలకు విస్తరింపచేసేందుకు పని చేయాలని ఆయన అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు గోలి ప్రభాకర్ గారికి మరియు మాలజనసేన కమిటీకి మధు కృతజ్ఞతలు తెలియచేసారు. త్వరలోనే సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మండల కమిటీలు జిల్లా కమిటీని పూర్తి చేయిస్తామని మాల జనసేన అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

■ **ఎస్సై ప్రవీణ్ కుమార్**



**తుంగతుర్తి, విశాల భారతి:** ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఘనంగా నిర్వహించుకోవాలని తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు . మట్టి గణపతిని పూజిద్దామని, పర్యావరణాన్ని పరిరక్షిద్దామనే నినాదంతో వినాయకులను ప్రతిష్టించాలన్నారు. మట్టి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి వివిధ ప్రాంతాలల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ప్రతి మండప ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు.



# బహిరంగ సభను సక్సెస్ చేయాలి

■ **సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సోమయ్య**

**జఫర్ గడ్, విశాల భారతి :** తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేడు స్వార్థంతో బిజెపి వివిధ రకాలుగా ఉపయోగించుకుంటుంది. అసలైన పోరాట యోధులు, సాయిధ పోరాట వారసులు కమ్యూనిస్టులే, చరిత్రను వక్రీకరిస్తే ఖబర్దార్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు.శుక్రవారం సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాల సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీ సెంటర్ నుండి ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1946,51 మధ్య సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని చెప్పారు.హిందూ భూ స్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెడ్తుండగా అన్ని కులాల,మతాల ప్రజల్ని సాయుదులు గా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకున్నరన్నారు.ఈ సుదీర్ఘ పోరాటంలో 4 వేల మంది ప్రాణాలు త్యాగం చేశారని గుర్తుచేశారు.10వేల గ్రామాలు విముక్తి అయ్యాయని పేర్కొన్నారు.ఆనాటి పోరాట ఘటనలకు, బీజేపీ,ఎంఐఎంలు మతం రంగు వేయాలని చూస్తు న్నాయని ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం పై శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఇక్కడి ప్రజల సమస్యల పష్కారానికి సీపీఎం శక్తి మేరకు పోరాడుతున్న దనీ చెప్పారు. వెట్టి చాకిరీ వ్యతిరేకంగా,దున్నేవారికే భూమికోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్తులదని, దీనీకి మతరంగు వేయడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలి.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్,గుండెబోయిన రాజు,యా తం సమ్మయ్య, నక్క యాకయ్య,వడ్లకొండ సుధాకర్,వేల్పుల పెద్ద రాములు,నల్లతీగల శీను, కాట భాస్కర్,నల్ల తీగల యాకయ్య,ఎస్కే ఇక్బాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బానిస మనస్తత్వాన్ని పారద్రోలాలి

■ **భూక్య ప్రసాద్**

**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు బిజెపి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు,"నా మట్టి నా దేశం" కార్యక్రమంలో భాగంగా,శుక్రవారం నాడు పినపాక నియోజక వర్గ బీజేపీ నాయకులు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయము నుండి మట్టి సేకరించారు. సేకరించిన మట్టిని జిల్లాకు,అన్ని జిల్లాల నుండి రాష్ట్రానికి,అన్ని రాష్ట్రాల నుండి మట్టిని సేకరించి దేశంలో అమర వీరుల స్థూపం నిర్మాణం కోసం పంపిస్తారని,ఈ దేశంలో జీవనం సాగిస్తున్నా ప్రతీ ఒక్కరూ ఈ దేశం పట్ల, ధర్మం పట్ల,మట్టి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి అని బీజేపీ ఉపాద్యక్షులు జాడి దేవేంద్ర వర ప్రసాద్ అన్నారు. అలాగే మన మట్టికి నమస్సులు మన వీరులకు వందనం మేరీ మట్టి మేరా దేశ్ అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని భక్తులతో జిల్లా నాయకులు భూక్యా ప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీ ఒక్కరూ బానిస మనస్తత్వాన్ని పారదోలేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అద్యక్షులు లింగంపల్లి రమేష్, బిజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి, నాగమణి , ఆర్ ఎస్ ఎస్ ఖండ అద్యక్షులు శ్రీనివాస్,కేకే రావు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన సీపీఐ

**అశ్వాపురం, విశాల భారతి :** అంగన్వాడీల సమ్మె 5వ రోజు భాగంలో సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శిఎస్కే షాబీర్ పాషా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడీల సమ్మెను విచ్చలనంచేస్తూ స్వయానా జిల్లా కలెక్టర్ అన్ని గ్రామాల అంగన్వాడి సెంటర్లో తాళాలు పగలగొడుతూ అలాగే, సిడిపిఓ కొంతమంది అధికారులు అంగన్వాడీల సమ్మె ఐదో రోజుకు చేరుకున్నప్పటికీ అసలు అంగన్వాడీలు సమ్మెకు దిగలేదు సమ్మె చేయట్లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి తీరును మానుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి ఏ ప్రభుత్వ ఉద్యోగి అందించని సేవలు అంగన్వాడి సిబ్బంది అందిస్తున్నారని, ఇలాంటి సిబ్బందిపట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, బీమా, పెన్షన్ సదుపాయాలు ఇతర శాఖల మాదిరిగా ఇచ్చే సర్వీస్ క్రమబద్ధీకరించాలి అని వారన్నారు. వేసవి సెలవులు, సబ్సిడీ గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని ఇచ్చిన హామీ ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదని విమర్శించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు సకల సౌకర్యాలు కల్పిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో పనిభద్రతా లేని దుస్థితి నెలకొందన్నారు, నెలల తరబడి వేతనం కోసం బిల్లుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరం శ్రీలత, హంసవేణి, సాహితీ, రాయల భారతి, కళావతి, సుశీల, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవాన్ మహోత్సవం విజయవంతం చేయాలి



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణంలో ఈ నెల 17వ తేదిన జరిగనున్న విశ్వకర్మ భగవాన్ మహోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని విశ్వకర్మ భగవాన్ ఆలయ కమిటి వారు తెలిపారు. శుక్రవారం ఆలయ కమిటీ, భక్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ మహోత్సవం పురస్కరించుకొని భీమ్‌గల్ లక్ష్మీ నరసింహస్వామి కమాన్ నుండి విశ్వకర్మ గుట్ట వరకు విశ్వకర్మ భగవాన్ చిత్రపటంతో మేల తాళాలు, భక్తి పాటలతో ఊరేగింపుగా గుట్టపైకి వెళ్ళడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా స్వామి వారికి పూజలు, యజ్ఞ హోమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత హారతితో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండలంలోని ప్రజలు, సమస్త విశ్వకర్మలు అందరూ పాల్గోన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగుల విఠలయ్య, బొమ్మెన పెద్ద రాజన్న, మంచిర్యాల రవీందర్, మంచిర్యాల రమేష్, చిలివేరి శ్రీనివాస్, శ్రీపాద గోపి, ఈశ్వర్, గణేష్, శ్రీనివాస్, బ్రహ్మయ్య, మందం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## స్టీల్ హౌస్ షాపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మొయిజ్ నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ స్టీల్ హౌస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ రూబీనా నజీబ్ పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ ను షాప్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రాబోయే ఎన్నికల్లో కేసిఆర్ కు బుద్ధి చెప్పాలి
- బిజెపి నేత కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి, విశాల భారతి:** అంగన్వాడీల న్యాయమైన సమస్యల్ని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి కొయ్యల ఏమాజి విమర్శించారు. గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ కు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా వారి సమస్యలు పరిష్కారం చేస్తామని.. అధికారంలో వచ్చిన కేసిఆర్ గద్దెనెక్కిన తర్వాత మర్చిపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని అన్నారు. అంగన్వాడిలను పర్మనెంట్ చేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాట్యుటీ కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, ఎస్ సి మోర్చ జిల్లా కార్యదర్శి నవీన్, నర్సింగ్, అంగన్వాడి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
# పీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షేట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజికవర్గంపెద్ద శంకరం పేట్ మండలం కమల పూర్ మీది తండాకు చెందిన బీమ్లా నాయక్ తల్లి మరణించిన విషయం తెలుసుకొని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరం పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, పెద్ద శంకరం పేట్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగిరెడ్డి, నాగల్గిద్దా, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, మాజీ ఆత్మ డైరక్టర్ కమలాపురం సత్యం కలరు, తదితరులు పాల్గొన్నారు.



# వంతెన నిర్మాణానికి 50లక్షలు మంజూరు

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మండల పరిధిలోని మంగళపల్లి చెన్నారం మధ్యలో వాగు పై వంతెన నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న రైతులకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 50 లక్షల రూపాయలతో మంజూరు చేసినట్లు మండల వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి తెలిపారు. మంగళపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు, ఈ వంతెన పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు అనంతరెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, గండికోట మురళి, గ్రామ కమిటి అధ్యక్షులు కదరి వెంకటేశ్, సీనియర్ నాయకులు తనయ్య, జంగయ్య, విజేందర్ పాల్గొన్నారు.



# 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు

**బెల్లంపల్లి, విశాల భారతి:** 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు సందర్భంగా పాత బెల్లంపల్లిలో జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మేకల రాజేశం జెండా ఎగరవేశారు. అలాగే ఆకనపల్లి గ్రామంలో శాఖ కార్యదర్శి బుడిమే వెంకటేష్ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75వ వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వేల మంది ప్రాణ త్యాగాలు చేసి లక్షల ఎకరాల భూమిని పంచిన కమ్యూనిస్టుల పోరాటం వృధా కాదని.. రవి నారాయణరెడ్డి, మైయూనుదీన్, చాకలి ఐలమ్మ లాంటి ఎంతోమంది నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరల భూస్వాముల విత్తందారుల చర్యలకు వ్యతిరేకంగా పోరాడి మట్టి మనుషులను పోరాట శక్తులుగా చరిత్ర తెలంగాణది. 17వ తారీకు రోజున హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాపూర్ శాఖ కార్యదర్శి కందుల సుదర్శన్, గంగన్న, రమేష్, పర్వతాలు, మల్లయ్య, పవన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# 'సమస్యలపై కౌన్సిలర్ ను నిలదీసిన ప్రజలు'

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్ ను సమస్యలపై ప్రజలు నిలదీశారు. కౌన్సిలర్ గా ఎన్నికై నాలుగేళ్లు కావస్తున్నా వార్డు అభివృద్ధి పట్టించుకోవడంలేదని.. కక్షపూరిత పాలన చేస్తున్నావని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని వార్డు అభివృద్ధికి కృషి చేయాలని వారు కౌన్సిలర్ కు సూచించారు.



## బాధితులను పరామర్శించిన
# పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి దామోదర్, ఉప్పరి విఠల్ ఘత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ శుక్రవారం వారి ఇంటికీ వెళ్లి వారిని పరామర్శించారు. వారితో పాటు నారాయణఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్, భాను గౌడ్, జహంగీర్, కొండల్ రెడ్డి, మూఢ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొలను వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**చిట్యాల,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కొలను వెంకటేష్ కి ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కొలను వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, కొలను సతీష్ గౌడ్,పొన్నం లక్ష్మయ్యగౌడ్, రత్నం నరసింహ, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మారగొని శివశంకర్ గౌడ్, యాకారి నరేందర్,బొడిగ ప్రభాకర్,రాజు పాల్గొన్నారు.



# మంత్రి మల్లారెడ్డికి స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం మీదుగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డినీ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ బెల్లంపల్లి రోడ్డు మార్గంలో ఆపి శాలువాతో సత్కరించి మర్యాదపూర్వగా కలిసారు. వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, కౌన్సిలర్స్ కో ఆప్షన్స్ మెంబర్స్, వివిధ మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన
# జిల్లా పోలీస్ కమిషనర్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, కమ్మర్ పల్లి, ఏర్గట్ల, భీమ్‌గల్, వేల్పూర్, పోలీస్ స్టేషన్ లను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సత్యనారాయణ తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని అన్ని ప్రదేశాలను పరిశీలించి స్టేషన్లో పరిశుభ్రతా ఎలా ఉందనే విషయం తెలుసుకున్నారు. అనంతరం రిసిప్షన్ కౌంటర్ కు వెళ్లి, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుడిని ఎలా గౌరవిస్తారు.. వారి ఇబ్బందిని ఎలా తెలుసుకుంటారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో 5ఎస్ విధానం అమలు కోసం తీసుకుంటున్న చర్యలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ త్వరలో వినాయక చవితి, మిలాద్‌ఉన్‌నబీ పండుగల సందర్భంగా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సిబ్బంది సాధకబాదలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎ.సి.పి జగదీష్ చందర్, భీమ్‌గల్ సి.ఐ. వెంకటేశ్వర్లు, ఆర్మూర్ రూరల్ సి.ఐ.గోవర్ధన్ రెడ్డి, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ.సురేష్ బాబు, ఎస్సై లు అనిల్ రెడ్డి, రాజశేఖర్, మచ్చేందర్ రెడ్డి, హరిబాబు, వినయ్, సిబ్బంది పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- వంగూరి దామోదర్

**నాగారం,విశాలభారతి:** నాగారం మండలం లోని ఫనిగిరి స్టేజ్ వద్ద ఏర్పాటు చేస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు టెక్నో డిడ్ ఐటీ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు శుక్రవారం బుక్క రాజు తిరుపతి కి అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని సమాజంలోని ప్రతి ఒక్కరి మంచి కొరకు తన జీవితమంతా ఎంతో కష్టపడి భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికి అంకితం ఇచ్చిన అంబేద్కర్ విగ్రహానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న అంటరానితనం అసమానతలు వివక్ష లేనటువంటి ఒక మానవత్వంతో కూడుకున్న సమాజం ఏర్పాటు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుక్కరాజు తిరుపతి తిగుళ్ల నరసయ్య,గంట సోమిరెడ్డి,వంగూరి సోమయ్య, వంగూరి అబ్బులు,ఎలా పాపయ్య,వంగూరు వెంకటయ్య,పేరాల గోపి,వంగూరి సందీప్,తిగుల్లా శేఖర్,బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకి అభయ యాప్, రోడ్ సేఫ్టీ,
# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

**బెల్లంపల్లి, విశాల భారతి:** రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు తాండూర్ సి. ఐ. శ్రీనివాస రావు, మాదారం ఎస్ఐ అశోక్ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ, అభయ యాప్ పై తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్ పరిధలోని ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ.. అభయ యాప్ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళల రక్షణకై, ఆధునిక సాంకేతికను ఉపయోగిస్తూ మీ భద్రత మీ లక్ష్యం అనే నినాదంతో అభయ మొబైల్ అప్లికేషన్ ఏర్పాటు చేశారు. ఈ అప్లికేషన్ను మహిళలు, ప్రయాణికులు, గృహిణులు, ఉపయోగించుకోవాలనీ కోరారు. మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్ ని రూపొందించటం జరిగిందనీ న్నారు. ఈకార్యక్రమంలో మాదారం ఎస్.ఐ. అశోక్, పోలీస్ సిబ్బంది, 60 మంది ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.



## ఉత్తమ పంచాయతీగా 'తిరుమలాయపాలెం'

**తిరుమలాయపాలెం, విశాలభారతి:** మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తిరుమలాయపాలెం గ్రామం నిలిచింది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ శానిటేషన్ కంపోస్టింగ్ ఘన వ్యర్థాలు పారిశుధ్యం లక్ష్యాలు సాధించినందుకు తిరుమలాయపాలెం గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా గుర్తించారు. స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి బాణోత్ సునిత, లను ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్, శాలువతో సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందించారు. జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో రాజేశ్వరి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సమాజ సేవయే లయన్స్ క్లబ్ ధ్యేయం

■ **లయన్స్ క్లబ్‌జిల్లా గవర్నర్ శివ ప్రసాద్**



**శాలిగౌరారం, విశాలభారతి :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయి లో సమాజ, స్వచ్ఛంద సేవలు చేయడమే లయన్స్ క్లబ్ ధ్యేయమని నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ చింతల వెంకట శివ ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలో సీఎంఆర్‌ఫంక్షన్ హాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం,3 నెలలు క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రసాద్ మాట్లాడారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమోంటోలు,ప్రశాంషా పత్రాలు అందజేసి అభినందించారు.సమాజం లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, వృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలోఉచిత కుట్టు శిక్షణ నేర్పించడం అభినందనీయమన్నారు,శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నో సామజిక కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి దాతలు ముందుకు రావాలని గవర్నర్ శివ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమం లో జోనల్ ఛైర్మెన్ రావిరాల అశోక్, ఫాస్ట్ జోన్ ఛైర్మెన్ ఎర్ర శంభులింగా రెడ్డి, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం వేణుగోపాల్ రెడ్డి, బచ్చు ఆంజనేయులు, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి,ఉపాధ్యక్షులు దునక వెంకన్న, సభ్యులు మారోజు వెంకటాచారి, రామడుగు వెంకట్రామ శర్మ, రామలింగయ్య శర్మ,డెంకెలసత్యనారాయణ,చిర్రబోయిన శ్రీనివాస్, వడ్లకొండ బిక్షం గౌడ్, దామెర్ల శ్రీనివాస్,మురారిశెట్టి కరుణాకర్, జోగు శ్రీనివాస్,చిత్తలూరి శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి, గుండు పరమేష్, రాపాక రాజు,కుట్టు మిషన్ శిక్షకురాలు ఆకవరం సరస్వతి, ఉపాధ్యాయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై రాజకీయ వేధింపుల కేసులు సరికాదు

■ **పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై ఏపీ ప్రభుత్వం రాజకీయ వేధింపుల కేసులు పెట్టడం దారుణమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కక్షపూరిత కేసులు సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. చంద్రబాబు పై ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ బలరాం అన్నారు. శుక్రవారం గణేష్ మండప నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ప్రదేశాలను ఎంచుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద శోభయాత్ర సమయంలో డీజే సౌండ్ లకు అనుమతి లేదన్నారు. ఎవరైనా అనుమతి లేనిదే డీజే సౌండ్ పెట్టినచో డీజే యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండపం వద్ద గుర్తింపు కార్డులతో కూడిన వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు. గణేష్ మండపాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖకు రూ.1000డీడీ కట్టి విద్యుత్ సరఫరా తీసుకోవడంతో పాటు నాణ్యమైన వైరింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యామ్ సుందర్, కౌన్సిలర్లు, ఆయా గ్రామల ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీయే శ్రీరామ రక్ష

■ **కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీయే శ్రీరామ రక్ష అని బాల్కొండ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఏర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదిన తుక్కుగూడలో జరిగనున్న విజయభేరి సభకు ప్రజలంతా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు ఖర్గే, ప్రియాంక గాంధీ, సీడబ్ల్యూసీ మెంబర్లు, ప్రస్తుత ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, తొమ్మిదిన్నరేళ్ళలో సీఎం కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ చేసి అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివ కుమార్, బ్లాక్ అధ్యక్షుడు ఆడెం గంగా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ముస్కు మోహన్, గడ్డం జీవన్, అన్వేష్, శేఖర్, సంజీవ్, శాంసన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేపటి సీఎం సభను విజయవంతంచేయండి

**ఆమనగల్లు, విశాల భారతి:** పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నెట్ రన్ ప్రారంభోత్సవంఅనంతరం..కొల్లాపూర్‌సింగోటం చౌరస్తాలో రేపు నిర్వహించే సీఎం కేసీఆర్ సభ విజయవంతం చేయాలని కడ్తాల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్ కోరారు. శుక్రవారం కడ్తాల్లోమాట్లాడుతూ.. సభకు మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, తెలంగాణ సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మి నర్సింహా రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బందితో ఇంటింటికి తిరుగుతూ సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం దమయంతి మాట్లాడుతూ.. అధిక వర్షాలు కురవడంతో నీటి గుంతలు ఏర్పడతాయి.. అందువలన దోమలు ఏర్పడతాయి. కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్లాస్టిక్ డబ్బాలు, కుండీలు, పనికిరాని వస్తులను ఉంచుకోవద్దు. అందులో నీరు పడి దోమల లార్వా అభివృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సింధు, సతీష్, ఆశా కార్యకర్తలు మీనా, లక్ష్మి, లలిత, ప్రమీల, రాధిక, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై ఎంపిపి అనిత అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై ఆమనగల్లు ఎంపిపి అనిత అసత్య ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులు జంతుక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో పదవులు, అనుభవిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రజల్లో ఆదరణ లేకపోతే ఎలా మూడుసార్లు గెలుపొందారన్నారని అన్నారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు కాబట్టే అధిష్టానం జైపాల్ యాదవ్ కు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. పార్టీలో సమన్వయంతో కలిసిమెలిసి ఉండి జైపాల్ యాదవ్ గెలుపుకై కృషి చేయాల్సింది పోయి, ఆమనగల్లు మండల పరిషత్ ఆఫీసులో బయట వ్యక్తులను తీసుకువచ్చి పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానాన్ని, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని అవమానపరిచే విధంగా వాక్యానించడం సమాజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బైండ్ల భీమయ్య, కాలే విక్రం, పసుపుల రంజిత్, కొమ్ము ప్రసాద్, ఎండీ అబ్బు, ఎండీ అప్సర్, గుండ మల్ల రాములు, వసపుల శ్రీరామ్, రేపని విజయ్, ఎండీ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్తల ధర్నాకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్టీపీ జిల్లా అధ్యక్షులు బాపు మల్ శెట్టి

**నారాయణఖేడ్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం వంటి కీలక డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలతో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణఖేడ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి బాపు మల్ శెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణఖేడ్ ఆర్డిఓ కార్యాలయం దగ్గర 5వ రోజుకు చేరుకున్న అంగన్ వాడీల నిరవధిక సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రసంగించారు. సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికం అన్నారు. మళ్ళీ పాత పద్ధతి లోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలివ్వడం సరి కాదన్నారు. ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి భోర్గి సంజీవ్, శిరోమణి, ఆశీర్వాదం, మన్నె రవి, గాళ్ళప్ప, బాబురావు పటేల్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు యస్, చిరంజీవి, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌విజయ భేరి సభను సక్సెస్ చేద్దాం

■ **పంజాల రామాంజనేయ గౌడ్**



**భువనగిరి టౌన్ (విశాల భారతి):** సెప్టెంబర్ 17న తుక్కుగూడలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ కలను సాకారం చేసిన దేవత సోనియా వస్తుండడంతో ఆ మహా నాయకురాలికి స్వాగతం చెప్పడానికి బాధ్యతగా రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు.



## నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

■ **మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్**

**చౌటుప్పల్ టౌన్, విశాలభారతి:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 19వ వార్డులోని చెరువుకట్టకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయడంపై మున్సిపల్‌వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్‌కృతజ్ఞతలు తెలిపారు. చెరువు చుట్టూ సీసీ రోడ్డు, వర్షపు నీరు, డ్రైనేజీ నీరు, సాఫీగా వెళ్లడానికి ఓపెన్ సైడ్ డ్రైనేజీ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా చెరువు కట్ట ఎక్కడానికి మూడు ప్రదేశాల్లో మెట్ల నిర్మాణం మహిళలు బతుకమ్మ సందర్భంగా చెరువులోకి బతుకమ్మలను విడవడానికి బతుకమ్మ ఘాటు ఏర్పాటు చేస్తామన్నారు. చెరువు కట్ట పైన ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు ఆటలాడుకోవడానికి చెరువు కట్ట పైన పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. సెంట్రల్ మీడియా లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇట్టి పనులు ఎమ్మెల్యే గారి చొరవతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. చౌటుప్పల్ చెరువును ఒక మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి ప్రజల పక్షాన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బత్తుల శ్రీశైలం గౌడ్ గారు ఒక పట్టణంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డు అందుకున్న కడ్తాల్ జిపి

**ఆమనగల్లు, విశాల భారతి :** కడ్తాల గ్రామపంచాయతీకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డు లభించింది. ఈ మేరకు శుక్రవారం కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డికు అవార్డు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా కడ్తాల ఉత్తమ గ్రామపంచాయతీ2023గా ఎంపికైందని సర్పంచ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డినిశాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వెంకటరమణారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, డిపిఓ శ్రీనివాసరెడ్డి, డిఆర్డిఓ ప్రభాకర్, కడ్తాల్ ఎంపీడీవోరామకృష్ణ,ఎంపీపీకమ్లిమోత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**బాల్కొండ, విశాల భారతి:** అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు అన్నారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెలో భాగంగా ఉద్యోగుల వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సమ్మె చేస్తున్నామని చెప్పారు. సమ్మెలో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా భయభ్రంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ఇతరులతో నడిపిస్తూ సమ్మె జరగడం లేదనే వాతావరణం తీసుకువస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే ఇంకా పెద్ద ఎత్తున సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ ఇన్చార్జి లు గంగా లక్ష్మి, ప్రమీల, లక్ష్మి, హంస, ప్రభవతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




# 'ఖుషి' హ్యాపీనెస్ షేరింగ్ 100 లక్కీ ఫ్యామిలీస్ కు లక్ష రూపాయలు

"ఖుషి" సినిమాకు ఘన విజయాన్ని అందించిన అభిమానులతో తన సంతోషాన్ని పంచుకుకున్నారు హీరో విజయ్ దేవరకొండ. ఖుషి హ్యాపీనెస్ షేర్ చేసేందుకు ఎంపిక చేసిన 100 లక్కీ ఫ్యామిలీస్ కు లక్ష రూపాయల చొప్పున చెక్స్ అందించారు. ఈ చెక్స్ అందుకుంటున్న ఫ్యామిలీస్ ఉద్వేగానికి లోనై విజయ్ ను హగ్ చేసుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ నాకు ఇంత ప్రేమ పంచుతున్న మీ కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఉంటుంది. ఎందుకంటే నేను కూడా ఒకప్పుడు ఇలా ఎవరైనా మనకు హెల్ప్ చేస్తే బాగుండు అని అనుకున్న వాడినే. చదువుకునే రోజుల్లో ఫ్రెండ్స్ అంతా వెకేషన్ వెళ్తే నేను డబ్బులు ఇంట్లో అడగి ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక ఉండిపోయేవాడిని. అవన్నీ దాటుకుని ఒక ఫ్యామిలీగా ఈ స్థాయికి చేరుకున్నా. ఇవాళ మీకు ఈ హెల్ప్ చేయగలుగుతున్నా అంటే అది నా పర్సనల్ కోరిక. ఈ లక్ష రూపాయలు అందిన తర్వాత కొంచెం సంతోషం కలిగి ఒత్తిడి తగ్గి, బలాన్నిచ్చి మీకు ఆనందంగా అనిపిస్తే నాకు అదే సంతృప్తినిస్తుంది. ఈ చిన్న సాయం మీకు ఉపయోగపడితే నాకు హ్యాపీ. నాకు థ్యాంక్స్ చెప్పకండి. మీతో నా ప్రేమను షేర్ చేసుకుంటున్నా అంతే. లాస్ట్ టైమ్ కొంతమంది పిల్లల్ని టూర్ కు పంపించా. ఈ ప్రోగ్రాం అనౌన్స్ చేసినప్పటి నుంచి 50 వేలకు పైగా అప్లికేషన్స్ వచ్చాయి. అయితే 100 మందికి మాత్రమే చేయగలుగుతున్నాం. ప్రతి ఇయర్ ఇంకొందరికి హెల్ప్ చేస్తా. ఇలా నేను స్ట్రాంగ్ గా ఉన్నంతవరకు, నేను సినిమాలు చేస్తున్నంతకాలం మీకు సపోర్ట్ చేస్తూనే ఉంటాను. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు థాంక్స్. అన్నారు.

# ఐకాన్ స్టార్ కు బాలీవుడ్ బాద్ షా ప్రశంసలు

తగ్గేదే లే అంటూ పుష్పరాజ్ గా పాన్ వరల్డ్ స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్నారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. పుష్ప సినిమాలో అల్లు అర్జున్ మ్యానరిజమ్స్ ని రీక్రియేట్ చేయని సెలెబ్రిటీ లేడు. సినిమాల నుంచి క్రికెట్ వరకూ ప్రతి ఒక్కరూ పుష్ప మ్యానరిజమ్స్ ని ఫాలో అయిన వాళ్లే. లేటెస్ట్ గా బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కూడా పుష్ప సినిమా గురించి, అల్లు అర్జున్ గురించి అదిరిపోయే ట్వీట్ చేసాడు. ఇటీవలే జవాన్ సినిమాను చూసిన అల్లు అర్జున్.. షారుఖ్ ఖాన్ పై ప్రశంసల వర్షం కురిపించారు. జవాన్ సినిమా బ్లాక్ బస్టర్ సాధించినందుకు టీమ్ అందరిని అభినందించారు. షారుఖ్ మాస్ అవతార్ తో పాటు ఆయన స్వాగ్ చూసి ఫిదా అయ్యినట్లు బన్నీ తన ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. అలాగే విజయ్ సేతుపతి, నయనతార, దీపికా నటనతో పాటు, అనిరుధ్ మ్యూజిక్,డైరెక్టర్ అట్లీ ని కూడా ప్రశంసించారు. అల్లు అర్జున్ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుంది. అల్లు అర్జున్ చేసిన ట్వీట్ కి కింగ్ ఖాన్ సూపర్బ్ రిప్లై ఇచ్చారు. బన్నీకి థాంక్స్ చెప్పిన షారుఖ్.. పుష్ప సినిమాని మూడు సార్లు చూశానని చెప్పడం గొప్ప విషయం. "మూడు రోజుల్లో మూడు సార్లు పుష్ప సినిమా చూసిన నేను మీ నుండి ఏదో నేర్చుకున్నానని ఒప్పుకోక తప్పదు!" అంటూ షారుఖ్ ట్వీట్ చేయడం అల్లు అర్జున్ ఫ్యాన్స్ ని ఆనందంలో నింపింది. త్వరలోనే వచ్చి వ్యక్తిగతంగా స్వయంగా బన్నీని కలుస్తానని షారుఖ్ చెప్పడం విశేషం.



# నభ.. వ్వాటే గ్లామర్

తెలుగు ప్రేక్షకులను మొదటి సినిమాతోనే మనసు దోచేసింది కన్నడ అందం నభా నటేష్. ఈ ఇస్మార్ట్ బ్యూటీ మొదట మోడల్ గా తన కెరీర్ ని ప్రారంభించింది. ఆ తర్వాత అతి తక్కువ కాలంలోనే హీరోయిన్ రేంజ్ కి ఎదిగిపోయింది. కన్నడలో మంచి హీరోయిన్ గా ఉన్న స్థానంలో ఉన్నప్పుడు, ఆమెకు టాలీవుడ్ లో ఆఫర్లు రావడం మొదలయ్యాయి. తెలుగులో మొదటి సినిమా, సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో పరిచయమైంది. తన క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో అందరి మనసు దోచేసింది. ఆ తర్వాత వరసగా ఆఫర్లు క్యూ కట్టాయి. ఇస్మార్ట్ శంకర్ లో అయితే అదరగొట్టేసింది. అందం, నటన విషయంలో తనకు తిరుగలేదని నిరూపించుకుంది. ఆ మూవీలో తన లోని గ్లామర్ డోస్ ని పరిచయం చేసింది. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో బ్యూటీ ఆఫర్లు క్యూ కట్టినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. అవకాశాలు తగ్గిపోయాయి. రావడానికి కొన్ని ఛాన్సులు వచ్చాయి కానీ, పెద్దగా క్లిక్ అవ్వలేదు. తన ఆరోగ్యం కారణంగా చాలా కాలం తానే స్వయంగా మూవీలకు దూరమైంది. ఇప్పుడు మళ్లీ, తిరిగి ఫామ్ లోకి రావాలని ప్రయత్నిస్తోంది. దానిలో భాగంగా అదిరిపోయే ఫోటోషూట్స్ తో మతిపోగొడుతోంది. మామూలుగానే నభా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఇప్పుడు ఆఫర్లు రావాల్సిన అవసరం కావడంతో, మరింత ఎక్కువగా రెచ్చిపోయి అందాలను ఆరబోస్తోంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్ లో మెరిసింది. ఇండోర్ లో వేసిన ఓ సెటప్ లో ఆ బ్లాక్ కలర్ డ్రెస్ లో హొయలు పోయింది. ఆ ఫోటోలు చూస్తుంటే, వర్షా కాలంలో,చల్లని వాతావరణంలో కూడా చెమటలు పట్టేలా ఉన్నాయి. తన నడుము, థైస్ అందాలు కనిపించేలా ఫోజులు ఇచ్చింది. ఎలాంటి జ్యూవెలరీ ధరించకపోయినా, ఆమె మెరిసిపోతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు ఆమె అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం నభా నటేష్ చేతిలో ఎలాంటి సినిమాలు లేవు. దాదాపు రేండెళ్లుగా ఈ బ్యూటీకి ఏ ప్రాజెక్ట్ కూ సైన్ చేయలేదు. దీంతో మళ్లీ కెరీర్ ను మళ్లీ గాడీలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. చివరగా నితిన్ మాస్ట్రో మూవీలో నటించింది. మరి మళ్లీ ఈ అందాన్ని వెండితెరపై చూసేది ఎప్పుడో.



# హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ (HBB) మోటార్‌స్పోర్ట్ రేసింగ్ టీమ్ ని పొందిన హీరో నాగ చైతన్య




ప్రముఖ టాలీవుడ్ హీరో అక్కినేని నాగ చైతన్య ఇటీవల ప్రముఖ మోటార్‌స్పోర్ట్ రేసింగ్ టీమ్, హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ (HBB) ఓనర్ షిప్ ని పొందారు. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో తనదైన ముద్ర వేసిన ఈ జట్టు ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ సీజన్‌లో పాల్గొనేందుకు సిద్ధమైంది. ఈ ఎక్సయిటింగ్ కొత్త వెంచర్ ని రేసింగ్ ప్రమోషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (RPPL) నిర్వహించి, ప్రమోషన్స్ చేస్తోంది.

నాగ చైతన్య, ఫార్ములా 1, సూపర్‌కార్‌లు, మోటార్‌సైకిళ్ల ను అమితంగా ఇష్టపడతారు. ఆయనకు మోటార్‌స్పోర్ట్‌పై చాలా ప్యాషన్ వుంది. స్పోర్ట్స్ పట్ల అతని ఆసక్తి, ఉత్సాహం, ఇండియన్ మోటార్‌స్పోర్ట్ డొమైన్ యొక్క సమగ్ర వృద్ధికి దోహదపడే గొప్ప ఉద్దేశంతో రేసింగ్ టీం లో ఇన్వెస్ట్ చేశారు. దీని గురించి నాగచైతన్య మాట్లాడుతూ.. "మోటార్‌స్పోర్ట్‌లో భాగం కావాలని ఎప్పుడునుంచో చూస్తున్నాను. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ టీమ్‌లో భాగమైనందుకు చాలా అనందంగా వుంది. ఇండియన్ రేసింగ్ లీగ్ ఇండియన్ మోటార్‌స్పోర్ట్‌లో ఔత్సాహికులందరికీ గొప్ప వినోదాన్ని అందిస్తుంది. అలాగే యువ ప్రతిభావంతులకు వేదికగా నిలిచింది. ఈ సీజన్‌లో స్ట్రీట్ రేసుల కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది వీక్షకులకు గొప్ప అనుభవంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను. అన్ని వయసుల వారికి మోటార్‌స్పోర్ట్ పట్ల అవగాహన పెరుగుతుండటంతో, దానిలో భాగం కావడానికి ఇది గొప్ప సమయం. ఇది జరిగేలా చేసిన చేసిన మిస్టర్ అఖిల్‌కి ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాలనుకుంటున్నాను.



# స్టార్ తనయ అందాల బ్లాస్టింగ్..!

బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ తనయురాలు సారా అలీ ఖాన్ కూడా హీరోయిన్ గా దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. సుశాంత్ సింగ్ రాజ్ పుత్ హీరోగా వచ్చిన కేదరనాథ్ సినిమాతో తెరంగేట్రం చేసిన ఆమె ఆరేళ్ల కెరీర్ లో 8 సినిమాలు చేసింది. స్టార్ తనయురాలు కదా అని అవకాశాలేమి ఊరికే రాలేదు. తనను తాను ప్రూవ్ చేసుకుంటుంది కాబట్టె సారా కి అవకాశాలు వస్తున్నాయి. ఈ ఇయర్ ఆల్రెడీ అమ్మడు మూడు సినిమాలు చేయగా ఒక సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అంతేకాదు సెట్స్ మీద సినిమాలు మరో నాలుగు ఉన్నాయి. అవి నెక్స్ట్ ఇయర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాలే కాదు సోషల్ మీడియాలో కూడా సారా సూపర్ యాక్టివ్ గా ఉంటుంది. ఆమె చేస్తున్న ఫోటో షూట్స్ అయితే ఫాలోవర్స్ ని మంత్ర ముగ్ధుల్ని చేస్తున్నాయి. సారా అలీ ఖాన్ స్కిన్ షో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేస్తుంది. తను ఏం చేసినా సంథింగ్ స్పెషల్ గా ఉండాలని అనుకునే అమ్మడు ఫోటో షూట్స్ లో కూడా తన టాలెంట్ చూపిస్తుంది. లేటెస్ట్ గా సారా ఇన్ స్టా లో షేర్ చేసిన ఫోటోస్ అయితే ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. పరువాలన్ని ప్రదర్శిస్తూ తన సోయగాలతో ఆడియన్స్ ని తన వల్లో పడేసుకోవాలని చూస్తుంది అమ్మడు. ట్రెండీ వేర్ లో బ్యూటిఫుల్ లుక్స్ తో కనిపిస్తుంది సారా అలీ ఖాన్. సారా షేర్ చేసిన ఈ ఫోటో చూసిన ఎవరైనా సరే ఆమె మాయలో పడిపోవడం ఖాయమని చెప్పొచ్చు. స్టార్ తనయురాలిగా తన మీద ఉన్న ప్రెజర్ అంతా కూడా పక్కన పెట్టి తనకు ఏం చేయాలని అనిపిస్తే అదే చేస్తూ వస్తుంది సారా అలీ ఖాన్.



# ఘనంగా 'గం..గం..గణేశా' టీజర్ రిలీజ్

"బేబీ" సినిమాతో రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా "గం..గం..గణేశా". ఇప్పటిదాకా తను చేయని యాక్షన్ జానర్ లో ఆనంద్ ఈ సినిమా చేస్తున్నారు. "గం..గం..గణేశా" సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగం శెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న"గం..గం..గణేశా" సినిమా టీజర్ ను ఇవాళ హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు శివ నిర్వాణ, అనుదీప్ కేవీ, విరూపాక్ష కార్తీక్ దండు, మిడిల్ క్లాస్ మెలొడీస్ డైరెక్టర్ వినోద్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా .. ప్రొడ్యూసర్ వంశీ కారుమంచి మాట్లాడుతూ మీరంతా టీజర్ చూశారు. టీజర్ ఎంత ఎనర్జిటిక్ గా, కామెడీగా ఉందో మూవీ కూడా అంతే యాక్షన్ కామెడీతో ఉంటుంది. ఇది ప్రొడ్యూసర్స్ గా మాకు, డైరెక్టర్ ఉదయ్ కు ఫస్ట్ మూవీ. మేము ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన ఆనంద్ కు థాంక్స్. ఈ ఇయర్ ఎండ్ కు "గం..గం..గణేశా" తెరపైకి తీసుకొస్తాం అన్నారు. "గం..గం..గణేశా" ఆనంద్ లాంటి హీరో దొరికితే డెబ్యూ డైరెక్టర్ కు ఎంత కంఫర్ట్ గా ఉంటుందో నేను ఈ సినిమాతో ఎక్స్‌పిరియన్స్ చేశాను. అలాగే మా ప్రొడ్యూసర్స్ కూడా ఎలాంటి స్ట్రెస్ మాకు ఇవ్వకుండా సినిమాకు కావాల్సినవి ఇచ్చారు. వినాయక చవితి చుట్టూ తిరిగే కథ ఇది. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ బేబి సినిమా రిలీజై రెండు నెలలు అవుతోంది. ఈ రెండు నెలల్లో బేబి సినిమాకు మీరిచ్చిన లవ్ మర్చిపోలేను. మీరు ఆ సినిమాను ఎంతో దూరం తీసుకెళ్లారు. బేబిలో ఎంత ఎమోషనల్ అయ్యారో "గం..గం..గణేశా" లో అంత ఎంటర్ టైన్ అవుతారు. కొత్త వాళ్లైనా, ఎక్స్‌పిరియన్స్డ్ డైరెక్టర్స్ అయినా హిట్స్, ఫ్లాప్స్ ఇస్తారు. కానీ ప్రతి దర్శకుడికి ఓ విజన్ ఉంటుంది. నేను దాన్ని నమ్మి సినిమా చేస్తాను. "గం..గం..గణేశా" బేబి సినిమా కలెక్షన్స్ దాటేస్తుందని..అలాంటి లెక్కలు వేసుకోలేదు. ఏ సినిమా ప్రత్యేకత దానికి ఉంటుంది. అన్నయ్య విజయ్ తో ఫ్యూచర్ లో కలిసి సినిమా చేస్తానేమో చూడాలి. ఇప్పటికైతే అలాంటి ప్రాజెక్ట్ అనుకోలేదు. అన్నారు.

# స్పార్క్ L.I.F.Eలో ఫస్ట్ సాంగ్



విక్రాంత్, మెహరీన్ పిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరో హీరోయిన్స్‌గా భారీ బడ్జెట్ తో రూపొందుతోన్న ప్రెస్టీజియస్ మూవీ 'స్పార్క్ L.I.F.E'. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాలో హీరోగా నటించడంతో పాటు విక్రాంత్ కథ, స్క్రీన్ ప్లే అందించారు. డైరెక్షన్ చేశారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్ హై బడ్జెట్, టెక్నికల్ వాల్యూస్‌తో ప్రొడ్యూస్ చేసింది. సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాగా 'స్పార్క్'ను తెరకెక్కించారు. మలయాళం బ్లాక్ బస్టర్ 'హృదయం', విజయ్ దేవరకొండ 'ఖుషి' సినిమాల ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ 'స్పార్క్ L.I.F.E'కు సంగీతం అందిస్తున్నారు. ఈ రోజు సినిమాలో మొదటి పాట 'ఏమా అందం'ను విడుదల చేశారు. అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సిద్ శ్రీరామ్ ఆలపించారు. విశాఖలోని ఓ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఈ పాటను విడుదల చేశారు. హేషం అందించిన అద్భుతమైన బాణీకి అనంత శ్రీరామ్ సాహిత్యం, సిద్ శ్రీరామ్ గాత్రం తోడు కావడంతో ఇన్స్టంట్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. హీరో విక్రాంత్, హీరోయిన్ రుక్సార్ థిల్లాన్ మీద ఈ పాటను తెరకెక్కించారు. విజువలైజేషన్ కూడా ప్లజెంట్‌గా ఉంది. ఆడియన్స్‌ను అట్రాక్ట్ చేస్తుంది. ఆల్రెడీ రిలీజైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. నవంబర్ 17న ఈ సినిమా విడుదల చేయనున్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.